శారదా (REGD) ఆభరణములు
శారదాగోల్డు కవరింగ్ వర్క్స్ (REGD)
చిలకలపూడి పోస్టు, మచిలీపట్నం (ఆంధ్ర)

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRA

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODDARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 295

విజయవాడ. ఆదివారం 28 1 1968 THE ANDHRA PATRIKA MORNING ** 10 పుటలు : 15 పైసలు

శ్రేష్ఠమైన వజ్రములు
నాణ్యమైన నగలు
బాపిలాల్ & సంపెనీ

హిందీ, ఇంగ్లీషు, ప్రాంతీయ భాషలలో సర్వీస్‌కమీషన్ పరీక్షలు

ఉద్యోగార్థులమధ్య భాషాసంబంధమైన భారం సమానం చేయడానికి ఆంధ్రపథకం

ఇందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కేంద్రాన్ని కోరాలని రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

త్రిభాషా సూత్రానికి సమర్థన : హిందీయేతరులు కోరే వరకు ఇంగ్లీషు కొనసాగాలని ముఖ్యమంత్రి స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 27:

ఇంగ్లీషులోను, హిందీలోను, మరొక భారతీయ భాషలోను నిర్బంధంగా పరీక్షలు నిర్వహించటంద్వారా కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో నియామకాల విషయంలో హిందీ-హిందీయేతరరాష్ట్రాలకు భారాన్ని సరిసమానం చేసేటందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కేంద్రానికి సూచించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

రాష్ట్ర మంత్రివర్గం నేటి ఉదయం జరిపిన ప్రత్యేక సమావేశంలో పార్లమెంటు సవరణతో ఆమోదించిన అధికారభాషాచట్టం, దానికి జతచేసిన తీర్మానం ప్రభావాలను గురించి చర్చించింది.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి మధ్యాహ్నం ఢిల్లీ బయలుదేరి వెళ్లడానికి ముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం కైఖరిని కేంద్రప్రభుత్వ నాయకులు కాస్త్రీస్ నాయకులనుండు తాను వుంచుతాడని తెలిపారు.

ఇటీవల పార్లమెంటు ఆమోదించిన భాషా చట్టంపై రాష్ట్ర కైఖరిని తెలిపే మొట్ట మొదటి యీ ప్రకటనలో ముఖ్యమంత్రి ఈ తీర్మానంద్వారా కేంద్ర సర్వీసుల విషయంలో హిందీయేతరులుపై తేబడిన ఎక్కువ భారాన్ని తొలగించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రలో ప్రచారితం అవుతున్న హిందీ వ్యతిరేకోద్యమం దుష్ప్రభావం ఎంతగానో నిరీక్షింపబడుతూవున్న యీ ప్రకటన యిప్పుడు వెలువడ్డది. విద్యార్థుల శ్రేయస్సునే ప్రధానంగా దృష్టిలోవుంచుకునే, తాము విధానాలను, కార్యక్రమాలను రూపొందించుతామని వారు పేర్కొన్నారు.

ఆంధ్రప్రభుత్వం కైఖరిని ఆయన వివరిస్తూ, హిందీయేతర రాష్ట్రాలు కోరినంత కాలం, ఇటీవల సవరించిన అధికారభాషా చట్టంలో సూచించినవిధంగా ఇంగ్లీషును సహభాషగా కొనసాగించాలని అన్నారు.

కేంద్ర, అఖిల భారత ఉద్యోగాలలో నియామకాలకై మూడు భాషలలో అంటే ఇంగ్లీషు, హిందీ, మరొక భారతీయ భాషలో పరీక్షలు నిర్వహించడం అవసరమని ఆయన తెలిపారు.

ఈ కేంద్రప్రభుత్వోద్యోగాలలో నియామకంలో అన్ని రాష్ట్రాలకు సమానమైన ప్రాతినిధ్యం లభించేటట్టు చూడడానికి తగు చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అన్నారు. ఈ ఉద్యోగాలలో నియామకం విషయంలో హిందీ, హిందీయేతర రాష్ట్రాల మధ్య భారాన్ని సరిసమానం చేయాలన్నారు.

దశాబ్దంకిందట అన్ని రాష్ట్రాలచేత ఆమోదించబడినది, ఇటీవల ఒక తీర్మానం ద్వారా పార్లమెంటుచే ఆమోదింపబడిన త్రిభాషా సూత్రాన్ని అన్ని రాష్ట్రాలు చిత్తశుద్ధితో అమలు జరపాలని ఆయన అన్నారు.

భాషాసమస్యను రాజనీతిజ్ఞతతో పరిశీలించాలని, క్రోధంకాని, తిరస్కారభావంకాని తగదని, ఇది జాతీయ సమగ్రతను బలహీనపరుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమస్యను అవగాహనతో, నిగ్రహంతో పరిశీలించవలసివున్న దన్నారు.

మద్రాసు శాసనసభ ఆమోదించిన తీర్మానాన్ని ఒక విలేఖరి ఆయనదృష్టికి తేగా, మరొక రాష్ట్రశాసనసభ ఆమోదించిన తీర్మానంపై వ్యాఖ్యానించడం తనకు ఇష్టం లేదన్నారు.

అయితే ద్విభాషాసూత్రాన్ని అవలంబిస్తూ మద్రాసు శాసనసభ తీర్మానించడం, ఆ తర్వాత వెంటనే అన్నిదశలలోను బోధనాభాషగా ఇంగ్లీషును పూర్తిగా తొలగించాలని ప్రకటించడంవల్ల అది ఏకాకితనానికి, స్తంభనకు దారితీస్తుందన్నది తన అభిప్రాయ మన్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థిలోకం తప్పుత్రోవ పట్టక, పరిస్థితిని సక్రమంగా అవగాహన చేసుకోవాలని, ఆందోళనకర పద్ధతులు, దవుర్జన్యచర్యలు విరమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తాను రాజకీయాలను గురించి చర్చించేటప్పుడు విద్యార్థుల శ్రేయస్సును గురించే ప్రధానంగా ఆలోచిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ప్రధాని ప్రభృతుల దిష్టిబొమ్మల దగ్ధం

విశాఖలో విద్యార్థుల చర్య: భాషా చట్టంపట్ల నిరసన

విశాఖపట్నం, జనవరి 27 : ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు నిన్న భాషాచట్టం పట్ల నిరసనగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, ఉపప్రధాని మొరార్జీ దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కేంద్ర విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన్‌ల గడ్డిబొమ్మలను మేళతాళాలతో వూరేగించి, అనంతరం దహనం చేశారు.

గడ్డిబొమ్మలను వూరేగించినప్పుడు పెక్కుమంది విద్యార్థులు ఏడ్పులు, పెడబొబ్బలు పెట్టారు. దాదాపు వేయిమంది విద్యార్థులు నల్లబ్యాడ్జీలను ధరించి, కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ ఎ. వి. భానోజీరావు నివాసంద గ్గర వరకూ గడ్డిబొమ్మలను వూరేగించారు. అక్కడ ఆ బొమ్మలను తగులబెట్టారు.

వూరేగింపు ప్రశాంతంగా జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

విద్యార్థుల కార్యాచరణమండలి పిలుపును పురస్కరించుకుని పట్టణంలో నిన్న హర్తాల్ ప్రశాంతంగా జరిగింది. (స్వ. వి)

రాజమండ్రిలో

రాజమండ్రి, జనవరి 27 : రాజమండ్రి కళాశాలకు, పాటశాలలకు చెందిన 2000 మంది విద్యార్థులు నేడు హిందీకి వ్యతిరేకంగా పురవీధులలో వూరేగింపు జరిపారు. వూరేగింపు ప్రశాంతంగా జరిగింది. పోలీసులు గట్టి బందోబస్తు చేశారు. (స్వ. వి)

హిందీలో చట్టాల అనువాదాలు

యు. పి. గవర్నరు ఆర్డినెన్సు

లక్నో, జనవరి 27 : ఉత్తర ప్రదే. గవర్నరు శ్రీ బి. గోపాలరెడ్డి మొన్న ఇక్కడ ఉత్తర ప్రదే. అధికార భాష అనుబంధ అంశాలు) ఆర్డినెన్స్, 1968ని జారీచేశారు.

ఆరంభంలో ఇంగ్లీషులో ఆమోదించబడిన కొన్ని చట్టాల అధికార హిందీ అనువాదాల ప్రచురణకు యీ ఆర్డినెన్సు వీలుకల్గిస్తుంది.

కంబోడియా సరిహద్దుల ఉల్లంఘన న్యాయంకాదు

సంయుక్త ప్రకటనలో శ్రీమతి గాంధీ వార్షల్ టిటోల స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 27:

కంబోడియా సరిహద్దుల నుల్లంఘించడంలో దెట్టి దౌచిత్యమూ లేదని కంబోడియా స్వతంత్ర సార్వభౌమకి ప్రతిపత్తిని కాపాడుకునేటందుకు చేసే కృషిలో తమ సానుభూతి మద్దతు యివ్వగలమని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటోలు యిరువురును నేడు వెలువడిన తమ సంయుక్త ప్రకటనలో వక్కాణించారు.

తన సరిహద్దుల సమగ్రతను, స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని కృతనిశ్చయమైవున్న కంబోడియా దేశానికి తమ సానుభూతి మద్దతులను ప్రకటించి భారత యుగోస్లావియా అధినాయకుల సంయుక్త ప్రకటన నేడు, మార్షల్ టిటో సర్యటన పూర్తి కాగానే వెలువడింది.

ఈ సంయుక్త ప్రకటనలో ఈ నాయకులు వియత్నాంలో బాంబుల దాడుల నిలుపుదల జరుగకపోడం పట్ల, తమ విచారాన్ని వ్యక్తం చేశారు. వియత్నాంపై బేషరతుగా బాంబుల దాడుల నిలుపుదల శీఘ్రమే ఆవశ్యకమని వీరు పునరుద్ఘాటించారు. సామాన్యమైన, సంపూర్ణమైన నిరాయుధీకరణను ఈ నాయకులిరువురూ బలపరిచారు. అంతర్జాతీయ పరిస్థితి ప్రమాద భరితంగా వున్నందువల్ల అన్ని దేశాలు కూడా ప్రయత్నంచేసి, నిరాయుధీకరణకు కృషి చేయాలి అని శ్రీ టిటో శ్రీమతి గాంధి విజ్ఞప్తి చేశారు.

అణ్వస్త్ర వ్యాప్తిని నిరోధించాలని ఈ మేరకు ఒక ఒప్పందం చేసుకోవాలని, అన్ని దేశాలకు న్యాయయుక్తమైన హక్కులు నివ్వాలని వీరు పేర్కొన్నారు.

వియత్నాం విషయంలో ఆ ప్రజలకు స్వేచ్ఛగా తమ భవిష్యత్తును నిర్ణయించుకునే అవకాశం ఇవ్వగల 1914 నాటి ఒప్పందం ప్రాతిపదిక ఫిదనే వియత్నాం సమస్యకు పరిష్కారం కుదరగలదని నేడు పునరుద్ఘాటించారు.

భారత్ పాకిస్తాన్‌ల విధానాల విషయంలో యీ సమస్యలు తాష్కెంట్ ఒప్పందం ఒరవడిలో సానుకూలం కాగలవనే అభిప్రాయంపై యిరువురు నాయకులు ఏకీభవించారు.

శ్రీమతి ఇందిరాగాంధి భారత్‌కు పాకిస్తాన్‌తో స్నేహపూర్వకార్థాలు కోరుతున్న విషయాన్ని అందుకై చేస్తున్న కృషినీ ఆమె వివరించారు.

—:o:—

'పన్నుల తగ్గింపు సాధ్యంకాని పని'

—మొరార్జీ దేశాయి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 27

ఆర్థికరంగంలో పెట్టుబడులను పెంపొందించేటందుకు పొదుపుకు అవకాశాలను యితోధికం చేసేటందుకు వీలుగా పన్నులను తగ్గించాలి అన్న కోరికను ఉప ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడు తిరస్కరించారు.

"దబ్బును సృష్టించేటందుకు ప్రభుత్వం దగ్గర మంత్రదండం యేమీ లేదు" అని ఆయన అన్నారు.

భారత దేశంలో ప్రయివేటు, ప్రభుత్వ రంగాలు వహించే పాత్ర అనే దానిపై భారతీయ మానవ సంక్షేమ సమాఖ్యవారు ఏర్పాటు చేసిన సదస్సుకు నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ ఉపప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ పై విధంగా అన్నారు.

"ప్రభుత్వం దగ్గర మంత్రదండం ఏదీ లేకపోగా, అభివృద్ధికి, యితోధికమైన ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఆర్థిక వనరులను రూపొందించ వలసిన బాధ్యత వున్నది" అని ఆయన అన్నారు.

"పన్నులే తగ్గించాలి అంటే వేరే 100 నుంచి 200 కోట్ల దాకా ఆదాయం తేగల మార్గాన్ని చూపించండి" అని ఆయన ప్రశ్నించారు.

భారతీయ మానవ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు, ఎం. పి. అయిన శ్రీ ఏ. కె. సేన్ తమ స్వాగతోపన్యాసంలో పన్నులను తగ్గించాలి అని చేసిన విజ్ఞప్తిని ప్రస్తావించి శ్రీ మొరార్జీ అట్టిది సాధ్యం కాదని నిష్కర్షగా చెప్పారు. ప్రత్యక్ష పన్నులలో నూరు కోట్ల దాకా తగ్గించినట్లయితే, పొదుపును పెట్టుబడులను పెంపొందించే అవకాశాలున్నా యేమో పరిశీలించాలని శ్రీ సేన్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ మొరార్జీదేశాయ్ తమ ప్రసంగంలో పరిశ్రమల ప్రగతికి పన్నుల భారం ఆటంకమవుతున్నది అన్న విషయాన్ని కూడా కాదన్నారు కంపెనీల రంగం అనేక సౌకర్యాలు మినహాయింపులు పరపతి ఏర్పాట్లు కల్పించబడి వున్నాయి.

ఈ సౌకర్యాల కారణంగానే ప్రయివేటు రంగానికి పెట్టుబడి మొత్తాన్ని ఆరు లేక ఏడు సంవత్సరాలలో పొందే అవకాశాన్ని కల్పిస్తున్నాయి అని ఆయన అన్నారు.

శ్రీ సేన్ చేసిన మరొక విజ్ఞప్తియైన పన్నుల విధానాన్ని పరిశీలించేటందుకు ఒక ద్రవ్యపరిశీలక సంఘాన్ని నియమించాలి అన్న విషయం పై శ్రీ మొరార్జీ ఎట్టి సమాధానం యివ్వలేదు. కాని త్వరలోనే పన్నుల పద్ధతిని మరింత సరళం చేయగల ప్రయత్నం చేయగలమని పేర్కొన్నారు.

బీహార్ కొత్త ముఖ్యమంత్రి సమస్య తేలని స్థితి

మండల్, సిన్హాలతో గవర్నర్ చర్చ : ఢిల్లీ నుంచి సీనియర్ నాయకులు రాగల సూచన

పాట్నా, జనవరి 27: బిహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో రాష్ట్రంలో మంత్రివర్గం వెంటనే ఏర్పడాలనే ఆత్రతను వ్యక్తం చేశారని ఆయనను కలుసుకున్న కాంగ్రెసు శాసనసభా పక్ష నాయకులు శ్రీ మహేష్ ప్రసాద్‌సిన్హా విలేఖరులతో అన్నారు.

అయితే గవర్నర్ శ్రీ బిందేశ్వరీ ప్రసాద్ మండల్‌ను ముఖ్యమంత్రిగా అంగీకరించారా? లేక ఆ ప్రతిపాదనను త్రోసిపుచ్చారా అన్న విషయంపై వారు యేటూ చెప్ప నిరాకరించారు.

శ్రీ సిన్హా, శ్రీ మండల్ యిరువురు గవర్నరుతో నేడు 30 నిమిషాలు చర్చలు జరిపారు.

రాష్ట్రంలో ఎట్టి జాప్యం లేకుండా మంత్రివర్గం యేర్పడాలని తాము అభిలషిస్తున్నామని గవర్నర్ వారితో అన్నారని తెలుస్తోంది. తాము యీ విషయంలో ఆదివారం సాయంకాలందాకా గడువు యిమ్మని అడిగామని శ్రీ సిన్హా చెప్పారు.

కాంగ్రెసు శోషిత్‌దల్‌ల కూటమి నాయకుడైన శ్రీ బి. ప్రసాద్‌మండల్‌ను ముఖ్యమంత్రిగా అంగీకరించారా? లేదా అన్న విషయం గురించి శ్రీ సిన్హా ఏమి చెప్పడానికీ నిరాకరించారు.

ఇది యిలా వుండగా కాంగ్రెసు వర్గాల నుంచియూ మంత్రివర్గం ఏర్పాటు విషయంలో బీహార్ కాంగ్రెసు నాయకులకు సలహా యివ్వడా

(మిగతా 6 వ కాలంలో)

నిజాం ప్రాసాదంలో పోయిన వస్తువులు

24 గంటల్లో పోలీసులచే పట్టివేత

హైదరాబాద్, జనవరి 27—పూర్వపు నైజాం ప్రాసాదంలో నుంచి దొంగిలించబడిన అమూల్యమైన, పురాతనమైన వస్తువులను 24 వ తేదీన ర్యాదు అందజేయబడిన మీదట 24 గంటలలోగా, పోలీసులు త్వరితగతిలో దాడులు జరిపి స్వాధీనం చేసుకొన్నారు.

ప్రాసాదం కావలి దళంలో ముగ్గురు సభ్యులను పోలీసులు నిర్బంధంలోకి తీసుకుని, వారు చెప్పిన విషయాలు ఆధారంగా విలువైన గోడ గడియారాలు, వాచీలు, రాళ్లు పొదిగిన బంగారు పాన్‌దాన్‌లు, మంచి పని తనం గల్గిన వివిధ రజత వస్తువులు, పిస్తోలు, చాకు ఒకే వస్తువుగా (జేబులో పెట్టుకోటానికి వీలయినది) తయారు చేయబడినది ఒకటీ, ఇంకా అనేక వస్తువులూ పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

(3 వ కాలం తరువాయి)

నికి కేంద్ర మంత్రులలో సీనియర్ ఒకరు రాగలరని, తెలియవచ్చింది. పోతే పోన్‌పై శ్రీ మండల్‌ను యీ విషయం పై తెలియజేయమని అడుగగా ఆయన తాము చివరికి ముఖ్యమంత్రి కాగలమని అందులో సందేహం లేదని అన్నారు. రాజభవన్‌నుంచి వెలువడిన ప్రకటన ప్రకారం నేటి ఉదయం యీ యిరువురు నాయకులు 9—30 గంటలకు గవర్నర్‌ను కలుసుకున్నారు. గవర్నర్ శ్రీ సిన్హాను రేపు మధ్యాహ్నం కలుసుకోమని కోరారు.

బిహార్ కాంగ్రెసు శాసన సభా పక్షం రేపు యిక్కడ సమావేశం కానున్నది. శ్రీ సిన్హా యీ సమావేశంలో తాజా పరిణామాలను వివరించగలరు.

వ్యవసాయోత్పత్తుల పరిశోధన

శ్రీ జగజీవనరామ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 27: వ్యవసాయ శాస్త్ర పరిశోధకులు కేవలం కాయధాన్యాల మీదనేగాక, దేశంలో ఉత్పన్నమయ్యే అన్ని రకాల పంటదినుసులపై పరిశోధనలను యెక్కువగా చేయాలని, కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగజీవనరాం నేడు విజ్ఞప్తి చేశారు.

ఐదు రోజులపాటు జరుగనున్న భారత దేశంలోని పంటవిధానాల సదస్సుకు కేంద్ర వ్యవసాయమంత్రి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సదస్సును వ్యవసాయ పరిశోధన మండలి వారు యేర్పాటు చేశారు.

భారత్ ప్రగతి: కోసిగిన్ హర్షం

సోవియట్ ప్రధానికి ఢిల్లీలో పౌరసన్మానం

న్యూ ఢిల్లీ, జనవరి 27:

భారత-పాకిస్తాన్ దేశ నాయకులు తమ సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకొని ఆసియా శాంతికై తోడ్పడగలరని తాము ఆశిస్తున్నామని రష్యా ప్రధాని కొసిగిన్ నేడు అన్నారు.

నేడు కొసిగిన్‌కు ఢిల్లీలో పౌరసన్మానం జరిగింది. తమకు జరిగిన సన్మానానికి జవాబు చెబుతూ శ్రీ కొసిగిన్ భారత్ అమెరికాకు నియత్నాంలో బాంబులదాడి ఆపమని చేసిన సూచనను హర్షించారు.

శ్రీ కొసిగిన్ భారత సోవియట్ మైత్రి పట్ల తమ ప్రశంసను వ్యక్తంచేశారు. 750 మిలియన్‌లైన ఉభయ దేశాల ప్రజల మధ్య మైత్రి కూడా ప్రపంచశాంతికి, సదవగాహనకు ఎంతో సహాయ పడ్డదని ఆయన ఉద్ఘాటించారు.

గత 20 సంవత్సరాల కాలంలోను భారత్ సాధించిన ప్రగతిని ప్రస్తావించి భారత్ ప్రగతి మార్గంలో చాలా దూరం వచ్చిందని, తాము యిలాగే యింకా ప్రగతి సాధించాలని ఆకాంక్షిస్తున్నామని ఆయన అన్నారు. గత రెండు దశాబ్దాలలోను, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలన్నీ కూడ సంచలనాత్మకమైన గొప్పకృషి చేశాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతాలలో సామ్రాజ్యవాద తత్వాలు ఉద్రిక్తతను సదా వుంచాలని కృషిచేశాయికాని, ఆయా దేశాల ప్రజలు మాత్రం దీన్ని వ్యతిరేకించి కృషిచేశారని శ్రీ కొసిగిన్ అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, జనవరి 27 : ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు విమానంలో ఢిల్లీ వెళ్లారు. 31వ తేదీ మధ్యాహ్నానికి మద్రాసువచ్చి, తిరుమలై వెడతారు. మరునాడు శృంగేరిమటం తిరుకల్యాణ మండపానికి శంకుస్థాపనచేసి ఫిబ్రవరి ఒకటవతేదీ రాత్రికి మద్రాసునుంచి విమానంమీద హైదరాబాదు చేర్తారు.

చిత్తూరులో బాష్పవాయువు ప్రయోగం

హింసా వ్యతిరేక ప్రదర్శకులచే బస్సుకుని వ్యవసాయ రైలు నంతెన, లైలుపట్టాల ధ్వంసం

హైదరాబాద్, జనవరి 27:

చిత్తూరులో ఒక రోడ్డు రవాణా సంస్థ బస్సుకు నిప్పుపెట్టి, రైల్వే వంతెనకు నష్టంకలుగజేసి, రైల్వే లైనును ధ్వంసం చేసిన దౌర్జన్య పూరితులైన హిందీ వ్యతిరేక ప్రదర్శకులపై పోలీసులు నేడు బాష్పవాయువు ప్రయోగించినట్లు ఇప్పటికు అందిన వార్తలవలన తెలుస్తున్నది.

పట్టణంలో పలుచోట్ల ప్రదర్శకులు వీధి దీపాలపై రాళ్లు రువ్వారు. సిగ్నల్ పోలిపోస్ తీగెలను తెంపివేశారు.

పట్టణంలో నిషేధాజ్ఞలు జారీ చేయబడినవి.

నిన్నరాత్రి చిత్తూరులో హిందీ వ్యతిరేక ప్రదర్శకులు ఒక లారీని తగులబెట్టారు. దీనితో తిరుపతినుండి చిత్తూరువెళ్లే బస్సులు, లారీలు నిలిపి వేశారు.

కాకినాడలో నల్ల జెండాల ప్రదర్శన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27—తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడలో జనవరి 26 వ తేదీన జరిగిన రిపబ్లిక్ దినోత్సవంలో హిందీ వ్యతిరేక విద్యార్థులు నల్లజెండాలను పట్టుకుని నల్ల బాడ్జీలను పెట్టుకుని హాజరైనారు.

రాజమండ్రిలో కిరాతు బహిష్కరణ

ఇచ్చటకు చేరుతున్న సమాచారాన్ని బట్టి రాజమండ్రిలో కిరాతు ప్రదర్శన పూర్తిగా బహిష్కరింపబడినట్లు తెలుస్తున్నది.

హిందీ వ్యతిరేక ఆందోళనకారుల పట్ల సానుభూతిగా కర్నూలులోని అఖిల్ సర్జన్ల పనికి హాజరు కాలేదని మరొకవార్తవలన తెలుస్తున్నది.

జనవరి 25వ తేదీన కుప్పంలో మద్రాస్—బెంగుళూరు మెయిల్‌ను నిలిపివేయాలన్న దృష్టితో రైలుపై రాళ్లు రువ్వుతున్న మూకలపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

గూడూరులో హిందీ వ్యతిరేక విద్యార్థులు 'హిందీదయ్యం.'' దిష్టి బొమ్మను తగులబెట్టారు.

విజయనగరంలో మెయిల్‌ను, ఎక్స్‌ప్రెస్‌ను ప్రదర్శకులు నిలిపివేశారు.

ప్రొద్దుటూరులో వెయ్యిమంది విద్యార్థులు పోస్ట్ ఆఫీసుపైనను, బ్యాంకుపైనమూ రాళ్లు రువ్వారు.

ఏలూరులో

ఫిబ్రవరి 5వ తేదీ వరకు శాలూకా మేజిస్ట్రేటు శ్రీ ఎస్. కోటేశ్వరరావు పట్టణంలో 144వ సెక్షన్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పట్టణంలో శాంతి స్థాపన మార్గాలు కనుగొనటానికై కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం శాసన సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు విద్యా సంస్థల అధిపతులతో ఒక సారమావేశాన్ని ఏర్పాటు చేశారు.

నిన్న విద్యార్థులు రైళ్ళను నిలిపి వేశారు. అయితే పోలీసులు వారిని తరిమివేసి రైళ్ళను కదలాలా సాగనంపారు. జనవరిమిల్లుకు ఆటంకం కలిగించినందుకు పోలీసులు 22 మందిని అదుపులోనికి తీసుకొన్నారు. (స్వ.వి.)

నెల్లూరులో

నెల్లూరు, జనవరి 27: నెల్లూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు నేడు మధ్యాహ్నం 12—30గంటలకు మద్రాసు—పూదా జనతా రైలును నెల్లూరు స్టేషన్‌లో నిలిపి వేశారు.

న్యూఢిల్లీ, జనవరి 27: భారతీయ రాజ్యాంగానికి అన్ని ప్రాంతీయ భాషలలో సరిఅయిన అనువాదాలను ఈ ఏడాది చివరిలోగా కేంద్ర న్యాయమంత్రిత్వశాఖ తీసుకొని రాగలదని తెలియవచ్చింది.





శ్రీ నివాస జ్యోతిషాలయమ్

ప్రతి శనివారం : విజయవాడ—ఏలూరులోక్, రామచంద్రపురం ఎదురుగా— స్వాగత టూరిస్టు హోటల్ నేడ పై భాగంలో— ప్రతి ఆదివారం : తాడేపల్లిగూడెం—గ్రామోద్యోగసంఘభవనంలో—సంఘనమోయార్థం. ప్రతి మంగళవారం : ఏలూరు—నరసింహారావు పేట పోస్టాఫీసువీధిలో — శ్రీధరు వెంకటేశ్వరరావు గారి మేడపై.

ప్రత్యేకత్వమగు "ఉపద్రష్ట"—శాస్త్రానుసారం—ఉద్యోగ—వ్యాపార—జలవాస్తు సంబంధమగు అన్ని ప్రశ్నలకు జవాబు లీయబడును. గ్రహదోషములకు శాంతులెరిగింపబడును.

సంప్రదించువేళలు : ఉ. 7 గం—10గం. సా. 2 గం. — 6 గం.

మానాప్రగడ వేంకట సుబ్బరాయుకని, నిడమర్రు పోస్టు, వ. గో. జిల్లా.

ట్రాన్ సిస్టర్లు

జపాన్ మోడల్ ఆల్‌వేవ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టరు వెలకు రు 10 లు చొ. వాయిదా పద్ధతిలో పొందండి. Prince Traders P. Box 1406, Delhi.

వైద్యము

పత్తి యుందా డా. సూరత్‌కర్, "అంటిస్టామర్‌సెల్" వాడి చక్కగా మాట్లాడండి. ఆసేకులరాభవద్దారు. Ramakant Bros, 480, Shanwarpeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలయును.

మేలురకమైన "AIC" సేమియా మెషిన్ (పవర్ అపరేటెడ్)



వివరాలకు : నవీన్‌చంద్ర & కంపెనీ 11, అంగప్పనాయకన్‌వీధి, మద్రాసు—1 పో. బాక్సు : 1578 ఫోన్ : 24595 ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో

తిరుమలతిరుపతి దేవస్థానములు

తిరుపతి

ఈ క్రింద తెలిపిన అర్హతలుగల అభ్యర్థులు మండి "సేల్స్" ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి. టి. దేవస్థానములు, తిరుపతి వారికి 5—2—1968 తేదీన లేక అంతకు ముందుగానే చేరునట్లు పంపవలెను.

1. వీరము స్కేలు : రు. 60—2—80, రూలు ప్రకారము మామూలు అలవెన్సులు.

2. వయస్సు : 25 యేండ్లలోపు.

3. విద్యార్హతలు : (ఎ) III ఫారము పరీక్ష ప్యాసై వుండవలెను. (బి) శరీర దారుఢ్యము, మర్యాదతోకూడిన ప్రవర్తన కలిగి యుండవలెను.

4. అదనపు అర్హతలు : మూడు లేక నాలుగు భాషలు మాట్లాడగలిగి వుండవలెను. తమిళ, కన్నడము, తెలుగు, తమిళం, హిందీ మరియు ఇంగ్లీషు.

తిరుపతి, 23—1—68 } బి. రామచంద్రన్, ఫర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

లీజుకు

లాడ్జింగ్ సెక్షన్ 5 సంవత్సరములకులీజుకు ఇవ్వబడును. వివరములకు : శ్రీ బృందావన్ హోటల్, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ—2 ప్రా. జి. కృష్ణమూర్తి.

వాయిదా చెల్లింపుపై ట్రాన్సిస్టర్

రు. 250 విలువ గల "డాల్" 3 బ్యాండ్ ఆల్‌వేవ్ ట్రాన్సిస్టర్ సు వెలకు రు. 25 చెల్లించి, కొను పద్ధతిపై పొందండి. నేడే మీ ఆర్డరును మాకు పంపండి.

Dollar Corporation (APM) Post Box 1011, Delhi-6.

శ్రీ బాలాంజనేయ ప్రశ్న

12నెలలకు జాతకము రు. 2/—, ప్రశ్నలు రు. 2/—పూర్తి పేరు, జాబు వ్రాసిన స్థలము తెలిపినచాలును. హనుమాన్ జ్యోతిషాలయము, 10వ తరగతి, అరండల్ పేట, విజయవాడ—2.

పావులు & గోడౌనులు

దేవరాజుముదలివీధి, పార్క్‌టౌన్, మద్రాసు—3 నందుగాని, దానికి సమీపమునందుగాని సుమారు 400చదరపుఅడుగులన రమణగల హోదామ—కమ్ గోడవును కావలెను. వివరములకు బాక్సు నెంబరు 226 C/O ఆంధ్రపత్రిక, నెం. 7 తంబుచెట్టి వీధి, మద్రాస్—1 కు వ్రాయండి.

కావలెను

నైలెకు రు. 100 మండి రు.500 వరకునంపాదించుకొనగోరు పార్టీ ఇన్‌వర్కర్లు కావలెను. బెరిలిన్ సూటింగులు, షర్టింగులు మరియు శాలువలు ఎగ్జిబిషన్‌కు వ్రాయండి ఉచితంగా పంపెదము.

ANGOORA SHAWLS Post Box No. 80 Ludhiana

హోమియోపతి

ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్‌ట్యూషన్ ఇవ్వగలము వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషనును సంపాదింప సందేశ్యలగుటకును యిదిమిక్కిలి ఉపయోగమైనది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్‌కొరకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ 6, స్ట్రింగర్సు వీధి, మద్రాసు—1.



ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ హౌస్, 4వ ఫ్లోర్, మేడమ్ కామా రోడ్, బొంబాయి—1. సిగ్నల్/నా దాడ్

tss. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

పై నౌక ప్రయాణికులతోను, సరకులతోను సీలాంగ్‌నుండి మద్రాసుకు 28—1—1968 తేది ఉ. 7 గంటలకు వచ్చునని ఎదురు చూస్తున్నాము.

నౌక రేవు చేరిన వెంటనే ప్రయాణికుల నార్తు క్వేలో దింపబడుదురు.

ఏజంట్సు : కే. పి. ఎ. షేక్ మహమ్మద్ రవుథర్ & కో, 41, లింగిచెట్టి వీధి, మద్రాసు—1. ఫోన్ : 25756 5 (Lines) తంతి : SHIPINDIA

సర్వోత్తమ యోగ పత్రి

హోమియోపతి వైద్యము తెలుగు భాషలో పోస్టులు శిక్షణ ద్వారానేర్పబడును. వివరములకు: శ్రీ నారసింహ హోమియో డిస్పెన్సరీ ఉల్లిపాలెం, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

వైద్యము

శ్రీ వెంకటేశ్వర వైద్య నిలయము కొర్రాయి పయ్యా, కాకినాడ, తూ. గో. జిల్లా. ఉబ్బసము నిధనమైనదే నయమగునట్లు గ్యారంటీగా చేయగల సమర్థులు కె. యస్. రాయుడు & బ్రదర్సు వివరములకు: పచ్చిగోళ్ళ సూర్యనారాయణ, పాలేరు, పయా రాజమండ్రి, తూ. గో. జిల్లా.

ఎలెక్ట్రికల్ గైడ్ రు 8

మోటారు మాన్యుయల్

మోటారు రు. 1, ఎలెక్ట్రికల్ బాయిలరు రు. 8, స్విచ్‌బోర్డు ఇండక్షన్ డ్రైవింగ్ రు. 6, ఆయిలీ ఇంజిన్ డ్రైవింగ్ రు. 6, మెకానిక్ గైడ్ రు. 6. అన్నియు తెలుగు పుస్తకములు. కోట కృష్ణమూర్తి, చిలకలగుంటపాలెం మచిలీపట్నం పోస్టు, (కృష్ణా జిల్లా)

ట్రాన్ సిస్టర్లు

"జాపెక్స్" ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను 35% కమిషన్ మరియు టి. ఏ. పాందు పద్ధతిపై విక్రయించుటకు ఇండియా మొత్తంమీద పార్ట్‌టైం/ఫుల్‌టైం ఏజెంట్లు కావలెను. శాంపిల్ ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి. JAPEX (INDIA) (AP-58) P. B. 1405, Delhi 6.

ట్రేయినింగ్

వెలకు రు.120నుండి రు.220 జేబులులగిన రెలిఫోను అపరేటర్లగను, రెలిఫోన్లలు గను సిగ్నలర్లుగను, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను P.U.C H.S.C. S.S.L.C & Matric Passed or Failed Boys & Girls కు శిక్షణ నివ్వబడును. రు. 1 ఎం.వో. పంపిన ప్రాస్పెక్టస్ & అప్లికేషన్ ఫారం అడ్మిషనుకు పంపబడును. Principal, B. T. & F. T. College, 1/14 Brodipet, Guntur (Regd. By Govt)

అమ్మకము

సిమ్మెంటు బిల్డింగు అమ్మకము

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు టవున్ 19వ వార్డు సెన్సెస్ లైను. పెద్దమైదానము ఎదుట గల యీ బిల్డింగు, స్థలము సుమారు 225 గజముల విస్తీర్ణము గలిగి వున్నది. కావలసిన వారు వివరములకొరకు యీదిగువ అడ్రసు వారితో సంప్రతించవలెను.

తివారి రాంప్రసాద్ 19 వ వార్డు సెన్సెస్ లైను. ఏలూరు.

మిరుకూడా ఇస్తారు

వెలకు సుమారుగా రు.50/- వుండే పద్ధతిలో ఉచితంగా మెమొరాండా ట్రాన్సిస్టరీలు స్టాం. ఇండియాలో యొక్కడైన పబ్లిక్ లిమిటెడ్ కమిషన్‌కూడా పొందండి. J. L. SANSON & Co, P. B. 1288, (APM), Delhi-6.



పేలము అమ్మకము

పనికిరాని ఉక్కు రైలు పట్టాలు, ఉక్కు స్లీపర్లు, కరగదీయగల ఉక్కు, స్టీలు, డ్రమ్ములు, సి.ఐ. బ్లాకులు, లోకోఇంజనులు, బాయిలర్లు, యిరుసులతోనున్న చక్రమరు సెట్టు, లీపిచేసిన వాగనులు యింకా అనేక అయిటములను హొబ్లియుందును మరియు తనుర్గోల్ డిపోవద్ద నున్న 95 నరికిమాలిన వాగనులు తేది 2—2—68న ఉ. 10 గంటలకు జనరల్ స్టోరు డిపో, దక్షిణ మధ్యరైల్వే, హుబ్లి వద్ద దక్షిణ మధ్యరైల్వే కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ వారి ఉత్తర్వుల మేరకు చంద్రమణి & కంపెనీ, నెం. 117, ఆర్మీనియన్ వీధి, మద్రాస్—1 వారిచే వేలం నడుపబడును. కేటలాగును అక్షర్లనుండి పొందవలెను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వేలంపుల వేలం నోటీసు

బనవాసి ప్రభుత్వ పశువుల ఫారమునకుచెందిన 4 ఒంగోలు జాతిఆవులు, 4 ఒంగోలు జాతి పెయ్యలు, 10 ముర్రా జాతి పడలు 3—2—68 తేదీ ఉదయం 11 గంటలనుండి బనవాసి ఫారము ఆవరణలో బహిరంగంగా వేలం వేయబడును. వేలములో పాల్గొనువారు ముందుగా రు. 100 లు డిపాజిట్టు చెల్లించ వలయును. వేలంలో గెలుపొందినవారికి డిపాజిటు వేలం చివరిలో వాపసు చేయబడును. వేలంలో గెలుపొందినవారు సెల్యూటాక్సుతో సహా చెల్లించి పశువులను వెంటనే తీసికొనివెళ్ళ వలయును. ఇతర వివరములు ఈ క్రింది ఆఫీసు అడ్రసునుండి తెలుసుకొనవచ్చును.

బి. నారాయణరావు, A/C సూపరింటెండెంటు, గవర్నమెంట్ పశువుల ఫారము, బనవాసి (వయా) ఎమ్మిగనూరు. కర్నూలు జిల్లా.

భాషా సమస్యపై వివిధ పార్టీల సభ

ప్రధాని ఇందిరాగాంధీ ఏర్పాటు: దేశ వ్యవహారాలశాఖచే నూతన పథకం తయారీ

న్యూఢిల్లీ, జనవరి 25 :

భాషాసమస్యపై తలెత్తిన తీవ్ర వివాదాలను, విభేదాలను తొలగించేందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ త్వరలో వివిధపార్టీ నాయకులను సమావేశపర్చి జాతీయ అభిప్రాయాన్ని రూపొందించగలరని తెలుస్తున్నది.

కేంద్ర సర్వీసులలోకి రిక్రూట్‌మెంట్‌లో హిందీయేతరులు, హిందీప్రాంతీయుల సభ్యత్వపు అసమానతను తొలగించటానికై యూనియన్-పబ్లిక్‌సర్వీసు కమిషన్ ద్వారా, కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లు నేడు అధికారపూర్వకంగా తెలిసింది.

పార్లమెంటు ఆమోదించిన భాషాతీర్మానాన్ని సస్పెండు చేయాలని మద్రాసు శాసనసభ తీర్మానం ఆమోదించటం, ఎన్. సి. సి. విషయంలో రాష్ట్రప్రభుత్వం చర్యలు గైకొనటం గమనించి యీ విషయంలో సత్వరచర్యలు గైకొనవలసిన అవసరాన్ని కేంద్రప్రభుత్వం గుర్తించింది.

అధికారభాషాచట్టం హిందీయేతరులపై రుద్దిన ఆదనపుభారాన్ని తగ్గించటంతో ఎట్టిచర్యలు తీసుకొంటే బాగుంటుందో నిర్ణయించటానికై, యీసమస్య పరిష్కారం విషయంపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ చవాన్ రాజకీయ స్థాయిలో కొద్దిరోజులో చర్చలు ప్రారంభించగలరని భావిస్తున్నారు.

కేంద్ర సర్వీసులలో రిక్రూట్‌మెంటులో అసమానత్వాన్ని తొలగించటానికై దేశవ్యవహారాలశాఖ ఒక సూత్రాన్ని రూపొందించి, ఆ సూత్రం వివరాలు తెలియనప్పటికీ, దానివలన అసమానత్వం తొలగిపోగలదని భావిస్తున్నారు.

ఇటీవల పార్లమెంటులో ఆమోదింపబడిన భాషాతీర్మానంపై ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ, మైసూరు రాష్ట్రాలలో ఎన్నో అభ్యంతరాలు కలిగినవి.

—:o:—

విమాన దళాల తరలింపు

ఉత్తర కొరియానుండి నౌక విముక్తికి అమెరికా చర్య

వాషింగ్టన్, జనవరి 25—అమెరికా గూఢచారి నౌకను స్వేచ్ఛగా ఉత్తరకొరియా నిర్బంధించిన అనంతరం అత్యంత శక్తివంతమైన అమెరికన్ బెల్ ఫైటర్ విమానాలు దక్షిణ కొరియాకు పంపబడినవి.

దక్షిణ కొరియాలోని కున్‌సాన్, సోస్ సహా అనేక ప్రదేశాలకు ఎఫ్—4 ఫాంట్స్, ఎఫ్—105 థండర్ చీఫ్ ఫైటర్ విమానాలతో కూడిన రెండు డజన్ల విమానాలను పంపినట్లు వాషింగ్టన్‌లోని సైనిక వర్గాలు చెబుతున్నారు. స్కైహాక్ నౌకను ఉత్తర కొరియా నిర్బంధించినప్పుడు దక్షిణ కొరియాలో ఎనిమిది అమెరికన్ ఫైటర్ బాంబర్లు వున్నట్లు తెలుస్తున్నది.

ప్యూబ్లోకన్నదే ఒక నౌక దాన్ని ఉత్తర కొరియా సముద్ర జలాల నుంచి అమెరికా పంపినది. దీనికి అణ్వస్త్ర శక్తిగల నైమానిక నౌక ఆధిపత్యం వహిస్తున్నది.

దక్షిణ కొరియాలో 55000 మంది అమెరికన్ సైనికులు గలరు. దక్షిణ కొరియాకు 540000 మంది సైన్యంగలదనీ, ఈ సైన్యం 340000 మంది గల ఉత్తర కొరియా సైన్యాన్ని మించి వున్నదనీ వాషింగ్టన్‌లో అమెరికన్ సైనికవర్గాలవారు భావిస్తున్నారు.

అమెరికన్ సిబ్బంది విడుదల కొరకు సూచన

అమెరికన్ నౌక నిర్బంధం అనంతరం కమ్యూనిస్టు రాజ్యాల వైఖరి గమనిస్తే అమెరికన్ నౌకను మాత్రం ఉత్తర కొరియా నిర్బంధంలో వుంచుకొని నౌకలోని 83 మంది సిబ్బందిని వదలివేసే సూచనలు వున్నట్లు భావిస్తున్నారు.

తప్పనిసరి అయితే సైనిక చర్య గైకొనాలన్న భావంతో వుంటూనే ప్రధానంగా హోరిమితో వ్యవహరించగలమని అమెరికా అధ్యక్ష భవనం వర్గాలు చెబుతున్నారు.

అధ్యక్షుడుజాన్సన్‌కు ఎప్పటికప్పుడువార్తలు తెలుపుతున్నారు. అధ్యక్ష భవనంలో గత రాత్రి జరిగిన ఒక సమావేశంలో ఆయన స్వయంగా అధ్యక్షత వహించారు.

అమెరికా నౌక, సిబ్బంది విడుదలకై చేసే ప్రయత్నంలో భాగంగా నిర్మిత నైమానిక, నౌకా రిజర్వు దళాలను పిలిపించాలని అధ్యక్షుడు జాన్సన్ ఆదేశించారు.

372 విమానాలు గల నైమానిక, రవాణా విమానాల రిజర్వు బలగాన్ని సన్నద్ధం చేయవలసిందిగా రక్షణ మంత్రి మెక్ నమారాన్ని అధ్యక్షుడు జాన్సన్ ఆదేశించినట్లు, అధ్యక్ష భవనం నేడు ప్రకటించింది.

—:o:—

ఫిబ్రవరి 4 న తమ్మిలేరు సేతు మహాసభ

హైదరాబాదు, జనవరి 25:— కేంద్ర మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు ఫిబ్రవరి నాల్గవ తేదీన ఏలూరుపూడిలో జరుగు తమ్మిలేరు ఎత్తిపోతల రైతు మహాసభలో పాల్గొంటారని శాసన సభ్యులు శ్రీ గొడ్డ విమ్మనూరి ప్రకటించారు.

కావుసారితాగి 77 మంది మృతి

ఎక్కిపూర్‌లో సంఘటన

కలకత్తా, జనవరి 26 : కిద్దర్‌పూర్ ప్రాంతంలోని ఎక్కిపూర్‌లో నిన్న కావుసారాయి తాగిన ఫలితంగా యిదుగురు స్త్రీలతో సహా 77 మంది చనిపోయారని పోలీసువర్గాల ద్వారా తెలుస్తున్నది. ఆస్పత్రిలో చేర్చబడిన వారిలో పలువురి పరిస్థితి క్షీణంగా వున్నట్లు తెలుస్తున్నది.

రైలెక్కబోలేని ఒక వ్యాపారస్థుడు విషపు సారాయికొని ఏరు తాగారట. పోలీసులు ముగురిని అరెస్టు చేశారు. నాటుసారాయిని, అయిదు మణుగుల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారట.

ఐక్యసంఘటన ప్రభుత్వాలను తొలగిస్తే కాంగ్రెస్ పతనం

ఏలూరు సభలో డాంగే హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

ఏలూరు, జనవరి 25 : కాంగ్రెసు తన రాజ్యాంగ అధికారం, పోలీసు బలం, ఆర్థిక శక్తితో పశ్చిమబెంగాలులోనలె ఐక్యసంఘటన ప్రభుత్వాలను తొలగించినా, కాంగ్రెసుకు యిక భవిష్యత్తు లేదని, కాంగ్రెసు పాలనకు ఇంకా అక్కడక్కడ కార్మిక, మధ్యతరగతి ప్రజలతోకూడిన ప్రజాస్వామికశక్తులు కాంగ్రెసు పరిపాలనను అంతమొందించగలవని యీరోజు ఇక్కడ మున్సిపల్ హైయ్యర్ సెకండరీ హైస్కూలు ఆవరణలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో అఖిల భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాంగే స్పష్టంగా చేశారు.

గత 5 రోజులుగా ఇక్కడ 'విప్లవనగర్'లో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ (మితవాద) 11వ మహాసభ సమాప్తి సందర్భంలో యీ బహిరంగసభ జరిగింది. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీకి తిరిగి కార్యదర్శిగా ఎన్నుకోబడ్డ శ్రీ నీలం రాజశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పుచ్చలపల్లి సుందరయ్య, తమ్మారెడ్డి సత్యనారాయణ కూడా ప్రసంగించారు. ఈ సందర్భంలో శ్రీ కె. బాపిరాజు సతీమణి శ్రీమతి కె. చంద్రమణి పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి 10 వేల రూపాయలు విరాళం ప్రకటించారు. శ్రీ డాంగేఉపన్యాసాన్ని శ్రీ కవర్ తెలుగులోకి తర్జుమా చేశారు.

ఈ బహిరంగసభకుముందు వివిధ జిల్లాల ప్రతినిధులలో 'కాంగ్రెసు రాజ్యం నశించాలి', 'ధర్మనిర నశించాలి', 'హిందీని బలవంతంగా రుద్దకూడదు', 'అధిక పన్నులు, అధిక ధరలు తగ్గాలి' మొదలగు నినాదాలు చేసుకుంటూ ఒక అరమైలు పొడుగున పెద్ద వూరేగింపు నడిచింది.

ఈ మహాసభలో పరిశీలకులతో సహా 700 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. 101 మంది సభ్యులుగలపార్టీ కొన్నిలకు 99 మంది సభ్యులను ఎన్నుకున్నారు. 21మంది సభ్యులతో కూడిన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు.

ఈ 21 మందిలో 7 గురు సెక్రటేరియట్ సభ్యులు కూడా వున్నారు. వీరు శ్రీయుతులు నీలం రాజశేఖరరెడ్డి (కార్యదర్శి), తమ్మారెడ్డి సత్యనారాయణ (సంయుక్త కార్యదర్శి), జి. ఎల్లమందారెడ్డి, గిరిప్రసాదరావు, రాజబహదూర్‌గౌడ్, నేములపల్లి శ్రీకృష్ణ, పి. వి. కృష్ణారావు.

సెంట్రల్ కంట్రోల్ కమిటీ సభ్యులుగా శ్రీయుతులు బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల లక్ష్మీ నరసింహారెడ్డి, పుచ్చకూరి చంద్రశేఖరరావు, స్వర్ణ వేమయ్య, సర్వదేవభట్ల రామనాథం, పి. ఈశ్వరరెడ్డి ఎన్నికైనారు. శ్రీ రాజబహదూర్‌గౌడ్ నాయకత్వాన ప్రోగ్రెస్‌యూనియన్ శాఖ, శ్రీ పి. వి. కృష్ణారావు ఆధ్వర్యాన కిసాన్ శాఖ, శ్రీ జి. ఎల్లమందారెడ్డి ఆధ్వర్యాన వ్యవసాయకూలీశాఖ నిర్మాణం అయాయి.

మార్చి 19వ తారీఖున అన్ని జిల్లాలనుండి హైదరాబాద్‌లోని ప్రభుత్వ కార్యాలయానికి వ్యవసాయకూలీల నిరసన పూరేగింపు ప్రదర్శనం జరపటానికి నిశ్చయించారు. ఫిబ్రవరి 7న పాట్నాలో జరుగబోయే అఖిల భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభకు 104 మంది ప్రతినిధులను పంపటానికి నిశ్చయించారు. ఇంత పెద్దసంఖ్యలో ప్రతినిధివర్గాన్ని పంపేది ఆంధ్రప్రదేశ్ ఒక్కటే అని అభిప్రాయపడుతున్నారు.

సాయం ప్రధానంగాగల ఆంధ్రప్రదేశ్‌లో అవసరాలకుపోను మిగులుధనంగల పెద్ద భూస్వాములనుండి రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టుబడులు సమకూర్చుకోలేక పోయిందని, కేంద్రప్రభుత్వం నుండి కూడా ఆవసరమైన నిధులు సాధించుకోలేకపోయిందని, అందువల్ల మూడు రెండు విధాల విఫలమైనదని కాంగ్రెసు ప్రభుత్వాన్ని తొలగించాల్సిన అవసరం వుందని స్పష్టంగా చేశారు. అందుకు ఏ ఒక్కపార్టీకి తగినంతబలం లేనందువల్ల, ఉభయ కమ్యూనిస్టుపార్టీలు ప్రధాన సాత్రధారులు. ప్రజాపార్టీ, యితర ప్రజాస్వామ్యవాదులు, వ్యక్తులు కలిసి బలమైన ఐక్యసంఘటన ఏర్పరచి కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా మరోక ప్రభుత్వాన్ని నెలకొల్పటానికి కృషిచేయవలసి వున్నదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సహకారాన్ని యీ ప్రయత్నంలో అర్థించటానికి కృషిచేయాలని, పరిస్థితిలో ఒత్తిడి వల్ల బుద్ధిపూర్వకంగా కాకపోయినా పశ్చిమబెంగాలలో, కేరళలోలా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కూడా యీ ఐక్యసంఘటనలో చేరకతప్పదని స్పష్టం చేశారు.

ఆర్థిక పరిస్థితిని ప్రస్తావించి, వ్యవసాయరాబడిపన్ను, ఆదాయాన్నిబట్టి ఎక్కువ శాతం వసూలు చేయటంలో వ్యవసాయ రెవిన్యూ సర్చార్జి పథకం అమలుపరచాలని సూచించారు. వ్యవసాయ ఆదాయంపన్నుకన్నా యీ రెండవ పథకమే అధిక ప్రయోజనకారి కాగలదని అభిప్రాయం వెలిబుచ్చారు.

బ్యాంకులకన్నా ఎక్కువ వడ్డీ యిస్తూ ప్రభుత్వం పెద్దభూస్వాములవద్దనుండి పెట్టుబడులు సాధించవచ్చు అని కూడా ఆ తీర్మానంలో సూచించారు.

భాషాసమస్య విషయం ఆమోదించిన తీర్మానంలో చిట్టచివరకు హిందీయే లింక్ భాష అయినా, బలవంతంగా ఎక్కడికీ దాన్ని రుద్దకూడదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. హిందీయేతర రాష్ట్రాలపై అధికారం తగ్గించాలని, యూనియన్ పబ్లిక్ పరీక్షలు — ప్రాంతీయభాషలలో జరగాలని, వివిధ రాష్ట్రాల జనాభా ప్రాతిపదికమీద ఉద్యోగాలకోటా నిర్ణయించి రిక్రూట్ చేయాలని పేర్కొన్నారు.

విద్యాస్థాయిలన్నింటిలోను తెలుగుబాషే బోధనాభాషగా వుండాలని, పరిపాలనాభాష తెలుగుభాషగానే వుండాలని తీర్మానంలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగుభాషవ్యాప్తికి యింతవరకు చేసింది ఆవగింజంతైనా లేదని ఆరోపించారు.

హిందీ వ్యతిరేక అందోళనలు

రాష్ట్రంలో పెట్రోల్ బాంబులు రైలెక్కేస్టేషన్లపై దాడి

హైదరాబాద్, జనవరి 25 : హిందీకి వ్యతిరేకంగా ఆందోళన జరుపుతున్న విద్యార్థులు నేడు కడపజిల్లాలోని రాజంపేటలో స్థానిక రైల్వేస్టేషన్ దక్షిణ కాబిన్‌కు నిప్పంటించి, సిగ్నల్స్ పాడుచేశారు. నారు పేటిపోస్ట్ లేగెలు కూడా తెలియేసి సిగ్నలింగ్ పరికరాలకు నష్టం కలిగించినట్లు ఇక్కడకు అందిన అధికార వార్తల్లో తెలుస్తున్నది.

ఆందోళన జరుపుతున్న విద్యార్థులు నిన్న పశ్చిమగోదావరిజిల్లాలోని శనివారపుపేటలో సిగ్నల్ లేగెలు తెంచివేశారు. జనవరి 26న మిల్లుపై రాళ్లు రువ్వారు. ఏలూరులో దుకాణాలన్నీ మూసివేశారు. నిన్న 144 సెక్షన్ విధించారు. నిర్బంధించబడిన 21 మంది విద్యార్థులను జామీనుపై విడుదల చేశారు.

నెల్లూరు జిల్లాలోని గూడూరు పట్టణ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు రాత్రి అంతా రైల్వేస్టేషన్‌లో వుండి, వచ్చిపోయే రైళ్లపై హిందీ వ్యతిరేక నినాదాలు వ్రాశారు. అయితే రైళ్లు ఏవీ ఆపలేదు. ఏలూరు—నెల్లూరు మధ్య పోలీసు బందోబస్తుతో రైళ్లు నడుపుతున్నారు.

కడపజిల్లాలోని బాజీపేటలో విద్యార్థుల స్థానిక పోస్టాఫీసులో తపాలాపెట్టెలు తొలగించారు. పెటిపోస్టీగెలు తెంచివేశారు.

తిరుపతిలో అన్ని ఉన్నత పాఠశాలలు పోలీసు గస్తీ సహాయంతో నిర్వహింపబడుతున్నవి.

ఏలూరు 144 వ సెక్షన్

హిందీకి వ్యతిరేకంగా వివాదాలు జరుపుతున్న విద్యార్థులు దవర్జన్య చర్యలకు దిగుతున్నారని ఏలూరులో నేడు 144 వ సెక్షన్ విధించారు. ఆందోళనకారులు రైల్వే సిగ్నల్స్ తెంచివేశారు. దుకాణాలు మూసివేశారు.

ఎస్. టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావులకు పద్మశ్రీ

మామిడిపూడి వెంకటరంగయ్య, ఎం. చలపతిరావులకు పద్మభూషణ్

న్యూఢిల్లీ, జనవరి 25 :

ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా రాష్ట్రపతి అయిదుగురికి పద్మవిభూషణ్, 28 మందికి పద్మభూషణ్, 44 మందికి పద్మశ్రీ బిరుదులు ప్రదానంచేశారు. వీరిలో ఆంధ్రకు చెందిన శ్రీ మామిడిపూడి వెంకటరంగయ, శ్రీ యం. చలపతిరావుకు పద్మభూషణ్, ఎస్. టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావులకు పద్మశ్రీ లభించినది.

హిందీ చలన చిత్ర నటులు వైజయంతిమాల, సునీల్‌దత్‌లు పద్మశ్రీ పొందిన వారిలో కలరు.

పద్మవిభూషణ పొందిన అయిదుగురు ప్రముఖుల పేర్లు ఇవి : రైల్వే లోర్కు మాజీ అధ్యక్షుడు కృపాల్‌సింగ్, మాజీ ఎన్నికల ప్రధానాధికారి కె. వి. కె. సుందరం. విదర్భవృద్ధ నాయకుడు డాక్టర్ ఎం. ఎస్. అనే, ఆర్థిక శాస్త్రవేత్త పి. సి. మహలనోబిస్, డాక్టర్ ఎస్. చంద్రశేఖర్.

పద్మభూషణ్ పొందిన 28 మందిలో సమాయాత కని శంకర్ జి. కురుప్, వ్యవసాయ పరిశోధన భారతీయ మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ బి. పి. లాల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ఎం. రుతురస్వామి, తూర్పు మండలం ప్రాంతీయ సైన్యాధికారి లెఫ్టినెంట్ జనరల్ మెనక్షా, టాటా ప్రాథమిక పరిశోధన సంస్థ డైరెక్టర్ ఎం. జి. కె. మీనన్‌లు కలరు. చలనచిత్ర నటి శ్రీమతి దుర్గాఖోటే, సర్దార్ యామిని కృష్ణమూర్తికి పద్మశ్రీ బిరుదు లభించింది. ఈ ఏడాది మొత్తం అయిదుగురు చలన చిత్ర కళాకారులకు, వీరిలో ఇద్దరు మహిళలకు పద్మశ్రీ లభించింది.

తప్పదని స్పష్టం చేశారు.

ఆర్థిక పరిస్థితిని ప్రస్తావించి, వ్యవసాయరాబడిపన్ను, ఆదాయాన్నిబట్టి ఎక్కువ శాతం వసూలు చేయటంలో పద్ధతిలో వ్యవసాయ రెవిన్యూ సర్చార్జి పథకం అమలుపరచాలని సూచించారు. వ్యవసాయ ఆదాయంపన్నుకన్నా యీ రెండవ పథకమే అధిక ప్రయోజనకారి కాగలదని అభిప్రాయం వెలిబుచ్చారు.

బ్యాంకులకన్నా ఎక్కువ వడ్డీ యిస్తూ ప్రభుత్వం పెద్దభూస్వాములవద్దనుండి పెట్టుబడులు సాధించవచ్చు అని కూడా ఆ తీర్మానంలో సూచించారు.

భాషాసమస్య విషయం ఆమోదించిన తీర్మానంలో చిట్టచివరకు హిందీయే లింక్ భాష అయినా, బలవంతంగా ఎవ్వరిమీద దాన్ని రుద్దకూడదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. హిందీయేతర రాష్ట్రాలపై అధికారం తగ్గించాలని, యూనియన్ పబ్లిక్ పరీక్షలు — ప్రాంతీయభాషలలో జరగాలని, వివిధ రాష్ట్రాల జనాభా ప్రాతిపదికమీద ఉద్యోగాలకోటా నిర్ణయించి రిక్రూట్ చేయాలని పేర్కొన్నారు.

విద్యాస్థాయిలన్నింటిలోను తెలుగుబాషే బోధనాభాషగా వుండాలని, పరిపాలనాభాష తెలుగుభాషగానే వ

దేశవ్యాప్తంగా రిపబ్లిక్ దినోత్సవాలు

వివిధ ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు

పతాకావిష్కరణోత్సవాలు నిర్వహణ

న్యూఢిల్లీ, జనవరి 27

18వ రిపబ్లిక్ దినోత్సవాన్ని భారత దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు, నేపాల్, సిక్కిం, భూటాన్, శ్రీలంకలలోవున్న భారతీయులు నిన్న శుక్రవారంనాడు భక్తి ప్రపత్తులతోను, సమధికోత్సాహంతోను జరుపుకున్నారు.

ప్రజల సంతోష సంభ్రమాలతోను, సైనిక, పోలీసు కవాతులతోను, రంగురంగుల దీపాలంకరణంతోను రిపబ్లిక్ దినోత్సవం అన్ని నగరాలు, పట్టణాలలో వైభవోపేతంగా జరిగి, స్వాతంత్ర్యం సాధించినప్పుడు కనిపించిన ఆనందోత్సాహాలు స్ఫురణకు వచ్చాయి.

ధైర్య సాహసాలు ప్రదర్శించినవారికి, వివిధ రంగాలలో సేవ చేసినవారికి ఈ ఉత్సవాల సందర్భంలో అవార్డులు బహూకరించబడినవి.

ముఖ్యంగా ఢిల్లీ నగరం ప్రజాసంద్రోహంతో పూరేగింపులతో, సైనిక కవాతులు, ఆయుధాల ప్రదర్శనలతో వెల్లివిరిసింది. పదివర ప్రాంతాలనుంచి ఈ ఉత్సవాలను తిలకించడానికి వేలాది ప్రజలు ఢిల్లీ వచ్చారు.

ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంతగా రాజధానిలోని ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలను రంగురంగుల దీపాలతో దేదీప్యమానంగా అలంకరించి వెలిగించారు.

కలకత్తా

కలకత్తాలోని బ్రిగేడ్ పెరేడ్ గ్రౌండ్సులో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా నిన్న సైనిక కవాతు జరిగింది. రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీర వందనం స్వీకరించారు.

దక్షిణ కలకత్తాలో కాంగ్రెసు ఏర్పాటు చేసిన సమావేశానికి శ్రీ పి. సి. సేన్ అధ్యక్షత వహించారు. దేశ స్వాతంత్ర్య రక్షణకు ప్రజలు దీక్ష పూనాలని శ్రీ సేన్ విజ్ఞప్తి చేశారు.

ఐక్యసంఘటన ప్రదర్శన

50 వేల మందికి పైగల ప్రజలు నిన్న కలకత్తాలో పెద్ద ప్రదర్శన జరిపి చట్టవిరుద్ధమైన ఘెరావ్ మంత్రివర్గాన్ని తొలగించడానికి నిర్విరామ పోరాటం కొనసాగించాలని శపథం తీసుకున్నారు.

ఈ ప్రదర్శనకు ఐక్యసంఘటన నాయకత్వం వహించింది.

నగరంలోని వివిధ ప్రాంతాలనుంచి ప్రజలు పూరేగింపులతో వచ్చి కేంద్ర కలకత్తాలోని నుబోద్ మల్లిక్ కూడలివద్ద కలిశారు. ఈ ప్రదర్శనకు శ్రీ అజయ్‌ముఖర్జీ, శ్రీ జ్యోతిబాసు ప్రభృతులు నాయకత్వం వహించారు.

ఐక్య సంఘటన ప్రదర్శన శాంతియుతంగా కొనసాగుతుండగా, శ్యాంబజార్ కూడలివద్దకు దగ్గరలో ఒక హోటల్‌లో వున్న కొంత మంది వ్యతిరేక నినాదాలు చేసిన ఫలితంగా అక్కడ కొట్లాట జరిగింది. హోటల్ కిటికీలు అద్దాలు పగిలి పోయాయి. పోలీసులు వచ్చి పరిస్థితిని అదుపులో పెట్టి ఆరుగురిని కస్టడీలోకి తీసుకున్నారు. ఈ సంఘటన జరిగిన జరిగిన కొద్ది సేపటికి ఒక బాణసంచా ప్రేలడంవల్ల సబ్‌ఇన్‌స్పెక్టర్ మంగళ వ్యక్తి గాయపడ్డారు.

బొంబాయి

బొంబాయిలో నిన్న ఉదయం ప్రభాత భేరీలు, పతాకావిష్కరణలతో రిపబ్లిక్ దినోత్సవాలు ప్రారంభమైనవి.

మహాత్మా చౌక్‌వద్ద సైనిక, పోలీసు దళాలు పతాక వందనం చేశాయి. మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్ పతాకవందనం స్వీకరించారు.

ఏడుగురు పోలీసు అధికారులకు పోలీసు పతకాలు బహూకరించబడినవి.

శివాజీ పార్కులో రాష్ట్ర యునైటెడ్ సంఘం ఏర్పాటు చేసిన బాలల బహిరంగ సభలో రాష్ట్ర విద్యామంత్రి ప్రసంగించారు. బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు ఆధ్వర్యాన చౌపాటివద్ద జరిగిన సమావేశంలో ఎ. ఐ. సి. సి. కోశాధికారి శ్రీ ఎస్. కె. పాటిల్ జాతీయ పతాకం ఆవిష్కరించారు.

భాష అనేది దేశం ఉత్తర, దక్షిణ భాగాలుగా చీలిపోవడానికి గాక, ఐక్యతకు దోహదం చేయాలని అన్నారు.

బొంబాయి మునిసిపల్ ప్రధాన కార్యాలయ భవనం మీద మేయరు డాక్టర్ డిసౌజా జాతీయ పతాకం ఆవిష్కరించారు.

అహమ్మదాబాద్

గుజరాత్ రాజధాని అహమ్మదాబాద్‌లో సైనిక వందనాన్ని గవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణ స్వీకరించారు. పెక్కు చోట్ల నృత్య, సంగీత, నాటక ప్రదర్శనలు, భజన కార్యక్రమాలు జరిగాయి.

గవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణ ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్య రక్షణకు గాంధిజీ ప్రబోధించిన సత్యాహింసల మార్గాన్ని అనుసరించాలని ఉద్బోధించారు.

భోపాల్

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో రాష్ట్ర పోలీసు దళాలు, బాలుర స్కౌట్స్, ఎన్. సి. సి. కేడెట్లు, కలసి పెరేడ్ చేశారు. గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి వందనం స్వీకరించారు.

దున్న సాయంత్రం ప్రత్యేక శైలిలో ఏర్పాటు చేయబడిన రక్షణ పరికరాల ప్రదర్శనకు" గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ ఉత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్ అధ్యక్షత వహించారు.

పాట్నా

పాట్నాలో గాంధి మైదానంవద్ద నిన్న ఉదయం సైనిక వందనం జరిగిన అనంతరం కొంతమంది రవుడీలు రాళ్ళు విసిరిన సందర్భంగా కొట్లాట జరిగింది. ఈ సంఘటనలో ఆరుగురు పోలీసులు, డి. ఎస్. పి. గాయపడ్డారు. తొమ్మిదిమందిని అరెస్టు చేశారు. రవుడీలు కార్లను కూడా ధ్వంసం చేసి, కార్ల యజమానులను కొట్టారని పోలీసులు చెప్పారు.

సైనిక వందనం జరిగినంతసేపు అక్కడకు వచ్చిన వారిలో కొంతమంది ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని బలపరుస్తూ నినాదాలు చేశారు. ఈ ప్రభుత్వం మొన్ననే పతనమైంది.

భువనేశ్వర్

భువనేశ్వర్‌లో జరిగిన రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ఒరిస్సా గవర్నర్ శ్రీ ఎ. ఎస్. ఖోస్లా జాతీయ పతాకం ఎగురవేసి, సైనిక వందనం స్వీకరించారు.

కవాతులో సైనిక దళాలు, పోలీసులు, హోంగార్డులు, పౌరరక్షణ దళాలు, ఎన్. సి. సి. కేడెట్లు, పాల్గొన్నారు.

కటక్‌లో పెరేడ్ గ్రౌండ్సులో ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ పతాక వందనం స్వీకరించారు. ఈ ఉత్సవాల సందర్భంగా కటక్ జైలులో దీర్ఘ కాలం శిక్షలు అనుభవించిన వారిని విడుదల చేశారు.

షిల్లాంగ్

అస్సామ్ రాజధాని షిల్లాంగ్‌లో గవర్నర్ శ్రీ విష్ణుసాహై జాతీయ పతాకం ఆవిష్కరించారు. ప్రజలు మత సామరస్యాన్ని పెంపొందించి దేశ సమైక్యతకు కృషి చేయవలసిందిగా ఆయన ఉద్బోధించారు.

సిమ్లా

హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లాలో నిన్న జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలలో పదివేల మంది ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ బహదూర్ సింగ్ జాతీయపతాకం ఆవిష్కరించి పోలీసు, హోంగార్డు, ఎన్. సి. సి. దళాల వందనాన్ని స్వీకరించారు. దేశాభివృద్ధికి రాష్ట్ర ప్రజలు పాటుపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీనగర్

కాశ్మీర్‌లోయలో మంచుపట్టంగా కురుస్తూ జనజీవితం స్తంభించి ఉన్నప్పటికీ నిన్న రిపబ్లిక్ దినోత్సవాలు సముచితోత్సాహంతో జరిగాయి.

శ్రీనగర్‌లోని స్టేడియం మైదానంలో పోలీసులు, హోంగార్డులు, అగ్నిమాపకదళాలు సమర్పించిన పతాక వందనాన్ని ఆరోగ్యమంత్రి మహమ్మద్ అయూబ్‌ఖాన్ స్వీకరించారు. వేలాది ప్రజలు ఈ ఉత్సవానికి హాజరైనారు

అనంతనాగ్, బారాముల్లా, పాంపోర్‌లలో కూడా ఈ ఉత్సవాలు వైభవంగా జరిగాయి.

లక్నో

ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో సైనిక దళాలు, పోలీసుదళాలు నగర వీధులలోను, పోలో గ్రౌండ్‌లోను కవాతు జరిపాయి. గవర్నర్ శ్రీ గోపాలరెడ్డి సైనిక వందనం స్వీకరించారు.

రాజభవన్‌లో జరిగిన పతాక ఆవిష్కరణ సమావేశానికి మంత్రివర్గ సభ్యులు ఉన్నతాధికారులు పుర ప్రముఖులు హాజరైనారు. అమోఘమైన పుష్పాలతో పార్కులో వర్ణచిత్రాల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేయబడింది.

నాగభూమి

కోహిమా, జనవరి 27: నాగభూమిలో పెక్కు చోట్ల పతాకావిష్కరణ ఉత్సవాలు జరిగాయి. కోహిమాలో బహిరంగ సభలో ఆర్థికమంత్రి శ్రీ కొకిషేసేమా ప్రసంగిస్తూ నాగాయిజానికి కమ్యూనిజం సరి పడదని చెప్పారు.

పట్టణాలు గ్రామాలలోని ప్రజలు రంగు రంగుల దుస్తులు వేసుకుని జానపద నృత్యాలు చేశారు.

మణిపూర్

మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో పీపుల్ కమిషనర్ శ్రీ బాలేశ్వర్ ప్రసాద్ జాతీయ పతాక ఆవిష్కరించి, మణిపూర్ రైఫిల్ దళాలు పోలీసు దళాలు సమర్పించిన వందనం స్వీకరించారు. మణిపూర్‌లోని అన్ని సబ్‌డివిజనల్ ప్రధాన కేంద్రాలలోను రిపబ్లిక్ దినోత్సవాలు జరుపబడినాయి.

రాజస్థాన్

రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో గవర్నర్ శ్రీ హుకుమ్‌సింగ్, సైనిక, పోలీసు, ఆర్. ఎ. సి., ఎన్. సి. సి., హోంగార్డు దళాల పతాకవందనం స్వీకరించారు.

దాని తర్వాత స్కూలు పిల్లల వ్యాయామ ప్రదర్శన జరిగింది.

జలంధర్

నిన్న ఇక్కడ జరిగిన రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా గవర్నర్ శ్రీ డి. పి. పాండే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ ప్రగతి, సౌభాగ్యం, ప్రతిపౌరుడు లక్ష్యంగా పుండాలని ఉద్బోధించారు.

గోవా

గోవా రాజధాని పాంజిమ్‌లో కేంద్ర గోవా పరి రిజర్వు పోలీసు దళాలు, ఎన్. సి. సి. హోంగార్డు దళాలు నిన్న కవాతు జరిపాయి. సుమారు పదినేల మంది పిల్లల ప్రదర్శన జరిపారు.

గోవా లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ నకుల్‌సేన్ జాతీయ పతాకం ఆవిష్కరించారు.

మద్రాసు

మద్రాసులో మెరినా బీచ్‌లో నిన్న ఉదయం గవర్నర్ సర్దార్ ఉజ్జల్‌సింగ్ జాతీయ పతాకం ఆవిష్కరించి సైనిక వందనం స్వీకరించారు. ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై గవర్నర్‌కు స్వాగతం చెప్పారు. ఈ ఉత్సవానికి రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులు హాజరైనారు.

సత్యమూర్తి భవన్‌లోని తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యాలయంలో శ్రీ సి. సుబ్రహ్మణ్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

హిందీ వ్యతిరేకోద్యమంలో భాగంగా నిన్నటి రిపబ్లిక్ దినోత్సవాన్ని డి. ఎమ్. కె. పార్టీ 'సంతాపదినం'గా జరిపింది.

కొచ్చిన్

కొచ్చిన్‌లో నిన్న ఉదయం దర్బార్‌హాల్ గ్రౌండ్స్‌లో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జరిగిన సైనిక, నౌకా, పోలీసు దళాల పతాక వందనాన్ని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ స్వీకరించారు.

దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు ప్రజలు పునరంకితం కావాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

ఈ ఉత్సవానికి భారత్‌లో ఇజ్రేలియా రాయబారి క్రిస్టాఫ్ కిమ్‌ర్రోవ్, ఉన్నత అధికారులు, పుర ప్రముఖులు హాజరైనారు.

స్థానిక హిందీ ప్రచార సభలో సమావేశాలు ప్రార్థనలు బహిరంగ సభ జరిగాయి.

హుబ్లి

ప్రభాత భేరీలు, బాలికల డ్రిల్, ఎన్. సి. సి. కేడెట్లు కవాతు, పతాక ఆవిష్కరణలతో రిపబ్లిక్ దినోత్సవాలు నిన్న ఉదయం ప్రారంభమైనవి. పిల్లలకు సిహాయులు పంచిపెట్టారు.

న్యాయ, నిర్వాహక విభాగాల వేర్పాటు

బంగాల్ గవర్నర్‌చే శాసనం

కలకత్తా, జనవరి 26 — న్యాయ, నిర్వాహక విభాగాలను వేర్పాటు చేస్తూ ఒక శాసనాన్ని పరిషత్ గవర్నర్ శ్రీ ధర్మవీర నేడు ప్రకటించారు. రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ఈ ప్రకటన జరిగింది. ఈ పథకం మొదట కృసంఘటన ఉద్యమం తరిలిన సమయంలో రూపొందించబడింది.

అఖిలాంధ్ర అంతటా దిగ్విజయంగా

30 వ రోజు ప్రదర్శి పబడుతున్న

విజయా ఇంటర్నేషనల్స్

రామ్ బార్ శ్యామ్

నిర్మాతలు : నాగిరెడ్డి చక్రపాణి

దర్శకత్వం : చాణక్య

విజయా కంబైన్స్ విడుదల

VIJAYA

మెస్సర్స్ టెక్స్‌మో ఇండస్ట్రీస్,

కోయంబత్తూరు

వారికి

మా హృదయపూర్వక శుభాభినందనలు!



పంపు సెక్షన్ కొత్త ఫ్యాక్టరీ ప్రారంభింపబడు శుభసమయమున హర్షాతిశయములు సర్వతోముఖ విజయము నాకాంక్షిస్తున్నాము.

*

వేలుమణి ఇంజనీరింగ్ ఇండస్ట్రీ

స్టార్టర్సు స్విచ్చీలు మరియు ఆయిల్ ఇంజనులు తయారుచేయువారు

తుడియలూరు P.O. :: కోయంబత్తూరు 11

NALIN

"జాగ్రత్తగా పట్టుకెళ్లాలి అని వ్రాయాలా?"

"అవసరం లేదు. అది సదరన్ రోడ్‌వేస్ ద్వారా వెళ్తున్నది."

ప్రతి సంవత్సరం సదరన్ రోడ్‌వేస్ ద్వారా కొన్ని లక్షల టన్నుల పార్సెల్లు తీసుకొని పోబడుతున్నవి. జాగ్రత్తతో తీసుకొని వెళ్లటం, వ్యక్తిగతమైన సేవ ఖాతాదారుని నమ్మకాన్ని పెంపొందింప జేసాయి. ప్రత్యేక శిక్షణ యివ్వబడిన ఉద్యోగుల ద్వారా పార్సెల్లు ఎక్కించటం, రవాణా చేయటం, దింపటం జరుగుతుంది. సదరన్ రోడ్‌వేస్ మీ పార్సెల్‌కు మంచి, భద్రతతమైన ప్రయాణాన్ని సమకూరుస్తుంది

పెంపొందుతున్న సుహృద్భావము, ఖాతాదారుని నమ్మకము సదరన్ రోడ్‌వేస్‌ను భారత దేశమంతటా వల అల్లినట్లు విస్తరింపజేయటానికి తోడ్పడ్డాయి. ప్రస్తుతం ఎంతోమంది తమ సరుకుల రవాణాకు సదరన్ రోడ్‌వేస్‌ను వినియోగించుకొనుచున్నారు.

TVS

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్

టివియస్ సమూహాలు కంపెనీలలో సభ్యసంస్థ

మధురై

విజయవాడలో ఉత్సవాలు

విజయవాడ, జనవరి 27: నిన్నటిరోజు పట్టణమంతటా రిపబ్లిక్ దినోత్సవం వైభవోపేతంగా ప్రశాంతంగా జరిగిపోయింది. అన్ని విద్యాసంస్థలలోను, ప్రభుత్వ కార్యాలయాలలోను, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలలోను రిపబ్లిక్ దినోత్సవం జరుపుకొని జాతీయ జండా ఆవిష్కరించారు.

విజయవాడ కేంద్ర సహకార స్టోర్సులో సిబ్బంది అంతా రిపబ్లిక్ దినోత్సవం జరుపుకున్నారు. డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఎ. కామేశ్వరరావు జాతీయ జండా ఆవిష్కరించారు.

రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో డివిజనల్ మెకానికల్ ఇంజనీయరు : శ్రీ ఎం. సి. దాస్ పతాక ఆవిష్కరణ చేశారు. సాయంత్రం శ్రీ కోరాడ నరసింహారావు బృందం 'మోహిని భస్మాసుర' నృత్యనాటకం ప్రదర్శించారు. సత్యనారాయణపురం రైల్వేకాలనీలో డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ శ్రీనివాసన్ పతాకాన్ని ఎగురవేసి సంగీత విభాగానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి ఎ. బి. కనకదుర్గ గాత్ర కచ్చేరి చేశారు.

కాంగ్రెస్ సేవాదళం

కాంగ్రెసు సేవాదళం ఆధ్వర్యానపూర్ణానంద పేటలో రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. ఉదయం శ్రీ ఎడ్లపాటి హనుమంతరావు పతాకాన్ని ఆవిష్కరించారు. సాయంత్రం జరిగిన బహిరంగసభకు సిటీకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షతవహించారు. శాసన సభ్యులు శ్రీయుతులు మరుపిళ్ళ చిట్టి, డా. టి. వి. ఎస్. చలపతిరావు ప్రసంగించారు. శ్రీ కె. సీతారామయ్య స్వాగతం పలికారు. శ్రీ దాళ్ల వెంకటేశ్వరరావు నివేదిక సమర్పించారు. శ్రీ శోభనాచలం వందనసమర్పణ చేశారు. గోల్డెన్ కాఫీ సెంటర్‌లో శ్రీ దాళ్ల వెంకటేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు.

సంస్కృత కేంద్రం

సంస్కృత కేంద్రంలో శ్రీ పాటిబండ్ల అప్పారావు పంతులు అధ్యక్షతన ఉత్సవం జరిగింది. శ్రీ చెరుకుపల్లి, సిద్ధాంతిరామయ్య పతాకావిష్కరణ చేశారు. నిర్వాహకులు శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహం స్వాగతం పలికారు. శ్రీయుతులు అయ్యంకి వెంకటరమణయ్య, సైడిపాటి సుబ్బరామశాస్త్రి, కృష్ణమూర్తి మొదలగువారు సంస్కృతభాష విశిష్టతను, అధికారభాష కాగల యోగ్యతను, అర్హతను నిరూపిస్తూ ప్రసంగించారు.

నేషనల్ టూరిస్టు టాక్సీ వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటీ

ది నేషనల్ టూరిస్టు టాక్సీవర్కర్సు కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యాన శ్రీ నాగేశ్వరరావుపంతులు పార్కులో రిపబ్లిక్ దినోత్సవం జరిగింది.

సిటీకాంగ్రెసు కార్యదర్శి శ్రీ వై. వి. రాఘవరావునాయుడు అధ్యక్షతవహించారు. శాసనసభ్యులు డా. టి. వి. ఎస్. చలపతిరావు పతాకావిష్కరణ చేశారు. సొసైటీ ముఖ్య ప్రోత్సాహకులు శ్రీ నందిరాజు శివరామకృష్ణయ్య సంఘం ప్రస్తుతం 30 మంది వర్కర్సు, 10 టాక్సీలతో వుందని, వెంటనే సహకారసంఘ చట్టంక్రింద రిజిస్టరు అవుతుందని నివేదించారు. ఏడూరుకాలువగట్టుమీద భారీస్థలం యిప్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ప్రభుత్వానికి ఖర్చులేదని, కేవలం సహకారం అందచేయటమేనని ప్రయాణికుల సౌకర్యంకోసం న్యాయమైన రేట్లతో ముందు బుక్‌చేసుకున్న వారికి ముందు అవకాశం యిస్తూ ప్రజాసేవ చేయగలదు అని నివేదించారు.

తరువాత డా. చలపతిరావు శ్రీ నాగేశ్వరరావుహాల్‌లో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

భగత్‌సింగ్ సేవాదళం

భగత్‌సింగ్‌హాలులో శ్రీ భగత్‌సింగ్ సేవాదళం ఆధ్వర్యాన జరిగిన ఉత్సవంలో సేవాదళ అధ్యక్షులు శ్రీ నూకల రామారావు పతాకావిష్కరణ చేశారు. శ్రీయుతులు కె. పిచ్చిరాజు, టి. దుర్గారావు మిటాయి, పండ్లు పంచిపెట్టారు. తరువాత శ్రీ కొలిపెట్టి హనుమయ్య అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయుతులు దళవాయి సుబ్బరామయ్య, డి. రాజరావు, ఎస్. వి. మల్లికార్జునరావు, ఎం. వి. దాసు, వి. రాములు మొదలగువారు ప్రసంగించారు. సేవాదళ కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు.

లాల్‌బహదూర్ సేవాదళం

లాల్‌బహదూర్ సేవాదళం ఆధ్వర్యాన సేవాదళ కార్యాలయంలో సేవాదళ అధ్యక్షులు శ్రీ బసవ అప్పలస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ కాళేశ్వరరావుమార్కెట్టు వద్ద బాపూజీ విగ్రహానికి వేదోక్తంగా పూజా విధులు నిర్వహించారు. శ్రీ నిమ్మగడ్డ వెంకట సుబ్బారావు సిద్ధాంతి పౌరోహిత్యాన శ్రీయుతులు కందుపిల్ల పద్మనాభం, పోతిన వెంకన్న యీ పూజాకార్యక్రమం నిర్వహించారు. శ్రీయుతులు ముదిలి వెంకటేశ్వరరావు పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ భోట్టా కొండంరాజు, శ్రీ అబ్దుల్ సమీద్ పిల్లలకు మిఠాయి, పండ్లు, పంచిపెట్టారు. శ్రీ యు తు అ నాండ్రాసి పోతన్న, రిపిరపు కోటేశ్వరరావు మొదలగువారు ప్రసంగించారు.

రోడ్డురవాణా కార్పొరేషన్ క్రికెట్ క్లబ్

రోడ్డురవాణా కార్పొరేషన్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యాన, డివిజనల్ కార్యాలయ హాలులో ఉత్సవం వైభవంగా జరిగింది. 4 రోజులు జరిగే సాంస్కృతికోత్సవానికి, సంగీత, నాటక, నాటికల పోటీలకు, కథానిక రచన, చిత్రకళ రచన పోటీలకు ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడెమీ అధ్యక్షులు శ్రీ పినల సూర్యచంద్రరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో ప్రదర్శింపబడిన ప్రత్యేక సంచికను శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య విడుదల చేశారు. ఉత్సవకమిటీ అధ్యక్షులు శ్రీ జి. పి. గుప్త అధ్యక్షతవహించారు. శ్రీ అనంత పుష్పహారాలను సమర్పించారు. శ్రీయుతులు ఎస్. ఎ. అయ్యంగార్, కె. రామచంద్రారెడ్డి, ఎస్. ఆర్. కె. దాసు, ఎం. ఆర్. అప్పారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఏ. నాగయ్య, టి. ఎస్. కాంతారావు మొదలగువారినుండివచ్చిన సందేశాలు చదివారు.

గంటల పంచాంగం

శ్రీప్లవంగనామ సం. పుష్య మాసం బ. చతుర్దశి : 1968 సం. జనవరి 28 ఆదివారం. ఆది: చతుర్దశి : రా. 11.30, పూ. 1.32, నక్షత్రం : రా. 9.12 మొదలు 10.44 వరకు.

1968 సం. జనవరి 29 సోమవారం. సోమ: అమావాస్య : రా : 9.59, ఉ. 12.31, నక్షత్రం: రా. 4.25 మొదలు 5.59 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నది సేయకునికి
పరాయణము పరమ ధర్మపథము ల కెల్లన్.
మహాభారతము.

శ్రీ ప్లవంగనామ సం. పుష్య బ చతుర్దశి: ఆదివారం

రిపబ్లిక్ దినోత్సవాలు

—:o:—

దేశం అంతటా రిపబ్లిక్ దినోత్సవాలు జరిగాయి. ఇప్పటికి 18 సంవత్సరాలుగా ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. ఆగస్టులో జరిగే స్వాతంత్ర్య దినోత్సవాలకు, ఈ రిపబ్లిక్ దినోత్సవాలకు తేడా గా ఆ ఉత్సవాలకు, సైనిక విన్యాసాలు మొదలైనది శోభాయమానంగా జరిగేందుకు వీలుగా ఏర్పాటు చెయ్యబడుతూ వస్తున్నాయి. అంతేగాక వివిధ రాష్ట్రాల సంస్కృతులు తెలిసేందుకు వీలుగా కూడా ఈ విన్యాసాలలో ఏర్పాట్లు జరుగుతూ వస్తున్నాయి. ఉపన్యాసాలు ఉండవు. కాని అన్ని రాష్ట్రాలలో ఊరేగింపులు మొదలైనవి జరుగుతున్నాయి. అంతవరకు జరిగిన ఇటువంటి ఊరేగింపుల సంగతి ఎట్లా ఉన్నా, ఈసారి ఊరేగింపులలో కొన్నిచోట్ల అలర్లు జరిగాయి. ముఖ్యంగా కలకత్తాలో పశ్చిమ ప్రాంతంలో కాంగ్రెసు మద్దతుదారులు, ఐక్య సంఘటన మద్దతుదారులు కొట్టుకున్నారు. కిరసనూగూడా ఉపయోగించారని వార్తలు చెబుతున్నాయి. రాష్ట్రపతి తమ రిపబ్లిక్ దినోత్సవ సందేశంలో దేశ ప్రజలకు చెప్పిన హితవుకు ఈ సంఘటనే గాక, అస్సాంలో జరిగిన అల్లర్లుగూడా విరుద్ధంగా ఉన్నాయి. అస్సాంలో గౌహతి మొదలైన కొన్ని ప్రాంతాలలో రిపబ్లిక్ దినోత్సవం రోజున కర్ఫ్యూ విధింపవలసినంతటి పరిస్థితి ఏర్పడిందంటే, ప్రజాస్వామ్య ధర్మంలో, రిపబ్లికన్ రాజ్యాంగ వ్యవస్థలో ఈ 18 ఏళ్లుగా గడించుకున్న అనుభవ పారమ్యం నంగతి ఇక ఏమి చెప్పవలసిఉంది ?

భారత రాజ్యాంగం అమలులోనికివచ్చి, భారతదేశం రిపబ్లిక్‌గా అవతరించడానికిగుర్తుగా దేశం ఈ ఉత్సవాలు జరుపుకొంటున్నది. రిపబ్లికన్ పద్ధతి రాజ్యాంగము, ధర్మము ప్రజల వలన, ప్రభుత్వాలవలన క్రమశిక్షణను, శాసనధర్మంలో అదుపులమైన విశ్వాసాన్ని, సర్వ సమస్యలను చట్ట విహితంగా, రాజ్యాంగధర్మ విహితంగా పరిష్కారం చేసుకోవాలన్న దీక్షా నిరతిని వాంఛిస్తాయి. కాని దేశం వంకకుమాస్తే,అంతా పెద్ద గందరగోళంగా కనిపిస్తున్నది. ప్రతి విషయాన్ని గురించి ఆందోళనలు కొనసాగింపబడుతున్నాయి. 18 సంవత్సరాల రాజ్యాంగం అమలులో కొత్త సమస్యలు ఉత్పన్నం కావడం సహజం. అంతేగాక నాల్గవ జనరల్ ఎన్నికల అనంతరం దేశంలో ఏర్పడిన పరిస్థితితో కొన్ని జటిల సమస్యలు ఉత్పన్నం అయినాయి. రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య సంబంధాలు, భాషా సమస్య ఈ విధమైన జటిలసమస్యలు. ఈ సమస్యల పరిష్కారం విషయంలో ఎవరుగాని స్థైర్యం ప్రదర్శిస్తున్నా జాడ కనిపించడం లేదు. ఇంచుమూలంగా మరికొన్ని సమస్యలు తలఎత్తుతున్నాయి. ఒక విధంగా చూస్తే, కొన్నికొన్ని రాష్ట్రాలు ఈ భాషా సమస్యనేగాక, ఇంకా ఇతరమైన సమస్యలను గూడా కేంద్ర రాష్ట్ర సంబంధాల పడుమను ఇరికించడం గోచరం అవుతున్నది. ఇంతటి విశాల దేశంలో, ఇంతటి జనాకీర్ణమైన దేశంలో, ఆర్థిక అభివృద్ధిని ఇంకా స్థాపించవలసి ఉన్న దేశంలో, ఇటువంటి అనేకమైన సమస్యలు తలఎత్తడంలో ఆశ్చర్యం లేదు. కాని దేశ నాయకత్వం ఆ సమస్యలను తిట్టుకొని పరిష్కరించడానికి సమర్థమైన పద్ధతిలో బాధ్యతలు ఎక్కి వ్యవహరిస్తున్నదా అనిగూడా ఇప్పుడు సరిశీలన చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిపోతున్నది.

ప్రజలకు ధర్మం దేశాలు మొదలైనవి చెయ్యడం పెద్ద కిష్టమైన విషయంకాదు కాని ఉపదేశాలు ఆచరణలో స్థితిని రూపొందాలి అంటే నాయకులు గూడా వాని ని ఆచరించవలసి ఉంటుంది. దేశంలో మాటకు చేతకు సంబంధం సామ్యం లేకపోతూ ఉన్నందువల్లనే ఇటువంటి ఎగుడు దిగుళ్లు ఏర్పడుతున్నట్లు విజ్ఞులైనవారు అందువల్లనే భావించడం జరుగుతున్నది.

పూర్వం, అనగా ఇంతవరకు ఈ రిపబ్లిక్ దినోత్సవాలు కాంగ్రెసు ప్రభుత్వం దేశం అంతటా, అధికారంలో ఉండగా జరుగుతూ వచ్చాయి. ఇప్పుడు ఈ రిపబ్లిక్ దినోత్సవం కొన్ని రాష్ట్రాలలో వేరుపార్టీల, లేక పార్టీల కిలయికల ప్రభుత్వాలు అధికారంలో ఉండగా జరిగాయి. ఇటువంటి ఒక రాష్ట్రంలో — బీహార్‌లో రిపబ్లిక్ దినోత్సవం రేపటగా, ఒకసంయుక్త విధాయక ప్రభుత్వం పడిపోయింది. కాంగ్రెసుపార్టీ — శోషిత్ దళ్‌లు సమైక్య పక్షంగా ఏర్పడి అచ్చట ప్రభుత్వాన్ని పడగొట్టాయి. బెంగాల్‌లో కాంగ్రెసుపార్టీ - పి. డి. ఎఫ్‌తో కిలసి అధికారం చేబట్టింది. బీహార్‌లో గూడా కాంగ్రెసు, శోషిత్ దళ్ ప్రభుత్వం ఏర్పడుతుంది. అయితే ఈ రెండు రాష్ట్రాలలో పరిస్థితులు ఒక్క విధంగా లేవు. బీహార్‌లో ఐక్య సంఘటనవారు "బంద్"ల ఆలోచన పెట్టుకున్నా, ఏర్పడిన కొత్త పరిస్థితిలో సర్దుకుపోగల లక్షణాన్ని ప్రదర్శిస్తున్నారు. బెంగాల్‌లో ప్రంట్ వారు తాము సాగిస్తున్న ఉద్యమంలో మూడవ మజిలీలో అడుగు పెట్టాం అంటున్నారు. ఇది అంతా ప్రజా స్వామ్య సంరక్షణకోసం, రాజ్యాంగ ధర్మ సంరక్షణకోసం జరుపుతున్నట్లు పేర్కొనబడుతున్నది. రాజ్యాంగం ప్రకారం అయితే అన్ని పనులు ఆ రాజ్యాంగం ప్రకారమే జరగాలి. అంతేగాని రాజ్యాంగంపేరున వీధులకు ఎక్కడం రాజ్యాంగ ధర్మ విరుద్ధమని అవుతుంది. పక్కి ముఖ్యమైన విషయం తిన్న తర్వాత అన్నం అనేది అన్నదే అయినా ఆ విధానాలు రావడం అన్నదే విచిత్రమైన గోచరిస్తున్నది.

రాజ్యాంగం ప్రజలకు హక్కులు ఇచ్చినట్లే బాధ్యతలను గూడా విధించింది. ఆ హక్కులు ఎంతో ప్రాధాన్యమో బాధ్యతలు గూడా అంతే ప్రధానం. ఆ హక్కులను అనుభవించాలంటే ఆ బాధ్యతలను నిర్వహించాలి. రాష్ట్రపతి తమ సందేశంలో ప్రజాస్వామ్యం క్రమశిక్షణకు, పరాయణత్వాన్ని వాంఛిస్తుంది అన్న స్పష్టమే, ఆ మాటల అర్థం ఇదే. ఏ హక్కుగాని స్వైర వ్యక్తిగా ఉండదు. బాధ్యతతో కూడిన హక్కులను అనుభవించడానికి క్రమశిక్షణ అవసరం. అప్పుడే పరాయణత్వ బుద్ధి ఏర్పడుతుంది.

అందువల్ల ఈ రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో ఆడంబర ద్యోతకాలైన ప్రదర్శనలకన్నా, రాజ్యాంగ ధర్మంలో, ఆ ధర్మంతాలూకు బాధ్యతలను ప్రజలకు వివరించడం అన్నది పద్ధతిగా పెట్టుకోవడం, అవసరమే. ఆ ఉత్సవాలకు సార్థకత లభించి, దేశం రాజ్యాంగ ధర్మాత్మకం కావడానికి విపులమైన అర్థం కలుగుతుంది. అప్పుడు, ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న బహుళ సమస్యలు తేలికగా పరిష్కారం కావడానికి వీలుగూడా ఏర్పడుతుంది.

—:o:—

బీహార్ ప్రత్యామ్నాయ ప్రభుత్వం

కాంగ్రెస్ బలపర్చే సూచన

న్యూఢిల్లీ, జనవరి 25 : బీహార్‌లో యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గం పరాజయం అనంతరం శోషిత్‌దల్ ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తే, దానిని బలపర్చటానికి అధిష్ఠానవర్గం రాష్ట్రకాంగ్రెస్‌కు అనుమతి ఇవ్వగలదని భావిస్తున్నారు.

బీహార్ మంత్రివర్గం పరాజయంపై వ్యాఖ్యానించటానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిరాకరించారు. ప్రస్తుతానికి ప్రత్యామ్నాయ ప్రభుత్వంలో కాంగ్రెస్‌పార్టీ చేరే సూచనలు లేవు.

జనవరి 28వ తేదీన జరిపే సమావేశంలో కాంగ్రెస్ కార్యవర్గం బీహార్ పరిస్థితిపై చర్చజరుపుతుంది.

ఆంధ్ర రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవం

బ్రహ్మాండమైన తేనీటి విందు : గవర్నరుచే పంచదస సీ. తారం

హైదరాబాద్, జనవరి 26: ఆంధ్రప్రదేశ్ రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవాలలో కొన్ని ఆకర్షణీయమైన హంగులు కన్పించినవి.

వీటిలో ఒకటి హైదరాబాద్‌లో ప్రధానమైన రహదారులలో ఒక భాగంగుండా లాంచన పూర్వకంగా జరిగిన కవాతు ప్రదర్శన. మరొకటి రాత్రివేళలాసనసభ సచివాలయ, తదితర భవనాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించటం. ఈ విద్యుద్దీపాలంకరణను బంజారనగరాల పౌరులు ఎంతో సంతృప్తి వ్యక్తంచేశారు. మరొక విశేషం ఎన్నడూ లేనంతగా రిపబ్లిక్ దినోత్సవాలలో కవాతు ప్రదర్శన తిలకించిన గవర్నరు గౌరవవందనం స్వీకరించిన మీదట ప్రసంగం చేయకపోవటం. ఇంతవరకూ జాతీయ దినోత్సవాలలో, సైనిక కవాతు ప్రదర్శనలు సికింద్రాబాద్‌లో గాలిపటాల పెరేడ్ మైదానంలో జరిగేవి. ఈ మాటు ఆంధ్ర ఇండిపెండెంట్ సబ్ ఏరియా కమాండర్ బ్రిగేడియర్ ఫ్రెడ్రిక్ నూనెస్ ఈ కవాతు ప్రదర్శన హైదరాబాద్‌కు మార్చబడింది.

రిపబ్లిక్ దినోత్సవాలలో అత్యంత ఆకర్షణీయమైన కార్యక్రమం పబ్లిక్ గార్డన్స్ ప్రధాన ద్వారంవద్ద ఎత్తయిన వేదికపై నుండి గవర్నరు శ్రీ పట్టం థానుపిళ్లై, మూడు త్రివిధ సైదుగున జరిగిన సైనిక కవాతు ప్రదర్శన తిలకించి గౌరవ వందనం స్వీకరించిన దృశ్యం. ఈ సైనిక విన్యాసంలో, కవచిత వాహనాలు, సాయుధ టాంక్‌లు, యాంత్రిక రక్షణ విభాగం, ఎ. ఒ. సి. ఇ. ఎమ్. ఇ. లకు చెందిన అనేక పదాతిదళ విభాగాలు, పోలీసులు, ఎన్. సి. సి., హోంగార్డులు, అగ్నిమాపక దళాలు పాల్గొన్నవి. సైనిక విన్యాసం జరుగుతుండగా మధ్య మధ్య 11 బ్యాండులు, ఆకర్షణీయమైన దుస్తులలో, వివిధ వాయిద్యములతో కవాతు ప్రదర్శనకు మంచి అందం చేకూర్చినది.

పోలీసు పతకాల బహూకరణ

కవాతు ప్రదర్శన వేదిక ముందుకు రావటానికి పూర్వం గవర్నరు ప్రశంసనీయమైన సేవలు చేసిన అయిదుగురు పోలీసు అధికారులకు పోలీసు పతకాలను బహూకరించారు.

గాంధీభవన్ వద్ద పతాకావిష్కరణ

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాసాని వెంకటరత్నం, పి.సి.సి. ప్రధాన కార్యాలయం గాంధీ భవన్ వద్ద జాతీయ పతాకం ఆవిష్కరించారు.

జంటనగరాల్లో అనేక ప్రాంతాల్లో, త్రివర్ణ పతాకాలు ఆవిష్కరించబడ్డాయి.

బడి పిల్లలకు, పతాక వందన సభల అనంతరం మిఠాయిలు పంచిపెట్టబడినవి. రాత్రి పూట ప్రభుత్వభవనాలను విద్యుద్దీపాలతో అలంకరించారు.

రాష్ట్ర ప్రజలకు గవర్నరు అభ్యర్థన

రిపబ్లిక్ దినోత్సవం ప్రజలు గతంలో నభించిన విజయాలను సింహావలోకనం చేసుకొని, భవిష్యత్తులో చేయవలసిన క్లిష్టతర పని కంకణంలు కావలసిన సమయం అని, ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టం థానుపిల్లై గత రాత్రి రాష్ట్ర ప్రజలకు రేడియోలో ఒక సందేశం యిస్తూ ఉద్ఘాటించారు.

"నేను అనుకొంటున్నట్లుగానే, దేశ సమైక్యతను పరిరక్షించటం మన ప్రధాన కర్తవ్యమని అందరూ భావిస్తున్నారని నా నిశ్చయం" అని శ్రీ థానుపిళ్లై తమ సందేశంలో పేర్కొన్నారు.

భారతదేశం ఇప్పుడు క్లిష్ట పరిస్థితి ఎదుర్కొంటున్నది. ప్రజలు తమ విధులను నిర్వర్తించి చిత్త శుద్ధితో జాతీయసమైక్యతను పెంపొందించాలి అని ఆయన ఉద్బోధించారు.

దేశ భవిష్యత్తు యువకులపై ఆధారపడి వున్నది కనుక యువజనులకు మార్గదర్శకత్వం వహించటం కూడా మన విధి.

యువజనులకు క్రమ శిక్షణ ప్రధానంగా అలవరచుకొనడము గుణం అని తామెల్లప్పుడు భావిస్తామనీ, మన విద్యా సంస్థలు, నూమూల వదువులోపాటు విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పి, తద్వారా వారు జీవయాత్రలో ఎదుర్కొనవలసిన ఒడుదుడుకులను పోరాడగల్గేటట్లు, ఉత్సాహంతోను ఎదుర్కొనగలిగేందుకు దోహదం చేయగలవనీ ఆశిస్తున్నామని గవర్నరు అభావం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పౌరులు ప్రత్యేక దీక్షా కంకణధారులు కావలసిన యీ సమయంలో సమైక్యంగా మెలగి తగు జీవన ప్రమాణాల అభివృద్ధికి దేశ సమగ్రాభివృద్ధికి కృషి చేయుటకు, తిరిగి కృత నిశ్చయులు ప్రకటించగలరని నా ధృఢవిశ్వాసం అని శ్రీ థానుపిళ్లై రేడియోద్వారా తమ సందేశంలో పేర్కొన్నారు.

గని ప్రమాదంలో 12 మంది మృతి

కెనేకీ, జనవరి 26 నేడిక్కడి ఒక బొగ్గు గనిలో సంభవించిన ప్రమాదంలో 12 మంది మరణించారని పోలీసులు చెప్పారు.

1963 లో ఇదే గనిలో 29 మంది మరణించారు. నేడు సంభవించిన ప్రమాదానికి ఇంకా కారణం తెలియలేదని పోలీసులు అన్నారు.

(3 వ కాలం తరువాయి)

వికెట్ నష్టం లేకుండ 10 పరుగులుతీసింది. సూర్తి, సదేకర్‌లుకూడా ప్రతిభావంతంగ ఆడారు. అంతలో సింప్సన్ బౌలింగ్ వచ్చింది. అతడు సూర్తిని, జయసింహను, సదేకర్తి అవుట్ చేశాడు. జయసింహ మొదట ఫ్లిన్టాఫ్‌లో ఒక్కపరుగు కూడా చేయలేక పోయాడు.

భారత్ మొదట ఇన్నింగ్స్ స్కోరు వివరాలు: అబిద్‌అలీ 78, ఇంజనీర్— 17, సదేకర్—49, సూర్తి—29, పటౌడీనవాబ్—14 (బ్యాటింగ్ జయసింహ— 0, సదేకర్తి —0, ప్రసన్న (బ్యాటింగ్)— 4 అదనపు పరుగులు— 5 మొత్తం 196.

వికెట్ పతనం 1—56, 2—111, 3—178, 4— 178, 5—184 6— 184

బవులింగ్ వివరాలు: హాక్ 13—34—0, ప్రిమన్ 10—2—50—0. హాల్టర్సు 4—0,—28—1, గ్లీసన్—12—3— 40—1, కౌపర్ 8—2 —79—1 సింప్సన్ 13—2— 25—3, వాకెలీ 2—0—3—0.

ఆస్ట్రేలియా మొదట ఇన్నింగ్స్: లారీ—66, కౌపర్— 32, మేహ్యూ—72, స్టార్ట్—94, బోస్టిన్ 7, సింప్సన్—7 వాకెలీ—0, జార్మన్—4, ప్రిమన్—11, హాక్— 1, గ్లీసన్— 14, అదనం—9. మొత్తం— 317.

బవులింగ్ వివరాలు: కులకర్ణి— 17—0—73—2, సూర్తి 11—1— 64—1, అబిద్‌అలీ 15—1—58—1, జయసింహ 2—0—9—0, బేడి 21—4—42—2, ప్రసన్న 19.6—5— 62—3.

సిడ్నీ క్రికెట్ :

భారత్ జట్టు బ్యాటింగ్ వైఫల్యం

6 వికెట్లకు 196 పరుగులు లభ్యం: 3.7 పరుగులకు ఆస్ట్రేలియా ఆలౌట్

సిడ్నీ జనవరి 27 :

భారత్, ఆస్ట్రేలియాల మధ్య ఇక్కడి జరుగుతున్న నాల్గవ క్రికెట్ టెస్టులో రెండవ రోజుగా నేడు భారత్ జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో మొదట బ్రహ్మాండంగా బ్యాటింగును ప్రారంభించి చివరకు ఆశ్చర్యకరంగా వైఫల్యం చెందింది.

భారత జట్టు నేడు ఆట ముగిసే సమయానికి ఆరు వికెట్ల నష్టానికి 196 పరుగులు మాత్రం చేసింది.

అంతకు ముందు ఆస్ట్రేలియా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 317 పరుగులకు ఆలౌట్ అయింది.

ఆస్ట్రేలియా తరపున ఆఖరి సారిగా ఆడుతున్న బాటిసింప్సన్ నేడు 25 పరుగులకే భారత్‌కు మూడువికెట్లను నష్టపరిచి ఆస్ట్రేలియాకు అనుకూల పరిస్థితిని తీసుకొని వచ్చాడు.

భారత జట్టు బ్యాటింగ్ మొదట్లోనూ ప్రోత్సాహకరంగా వున్నది.

అబిద్‌అలీ సదేకర్‌లు వరుసగా 78, 49 పరుగులు తీశారు.

మొదట అబిద్‌అలీ, ఇంజనీర్ కలిసి బ్యాటింగ్ ప్రారంభించారు. ఇంజనీర్ 17 పరుగులు తీసి భాపెల్ చేతిలో అవుటయ్యాడు.

భోజన విరామ సమయానికి భారత్ ఒక్క

(మిగతా 6 వ కాలంలో)

లేఖ:

ఉత్తర దేశంలో దక్షిణ దేశ భాషల ప్రచారం

దక్షిణ దేశంలో హిందీ ప్రచారం 1918 నుండి జరుగుతున్నది. వేలకొలది ఉత్తర భారతీయులు హిందీ నేర్చుకొన్నారు. ఇప్పటికీ మన్యారంగం దక్షిణ దేశంలో హిందీ ప్రచారం జరగుతూ వున్నది. స్వాతంత్ర్యం లభించినంత కాలం మద్రాసు రాష్ట్రం ఏదేశాని కేవనులంతా శిరసావహించారు. హిందీ ఎందుకు నేర్చుకోవాలి ? ప్రయోజనమేమిటి ? అని గూడా ఎవరూ ప్రశ్నించుకుండానే స్వాతంత్ర్య సంగ్రామంలో ఒక భాగంగా భావించి ప్రజలు హిందీ ప్రచారానికి సహకరించారు. స్వాతంత్ర్యం లభించిన తరువాత ఎవరి దృష్టితో వారు మార్చుకున్నారు. నాటిలో హిందీ భాషా వ్యాప్తిని గురించి వున్నతంగా చించడం గూడా ఒకటి అని చెప్పవచ్చును. ఉత్తరదేశంవారు భాషా హిందీని ఎవరు నేర్చుకుంటున్నాము. మంచిదే. కాని మన భాషలో హిందీవారు నేర్చుకొంటున్నారా ? అని దక్షిణ దేశంలో పలువురు ప్రశ్నించడం ఆరంభించారు. తమిళదేశంలో హిందీకి వ్యతిరేకంగా పెద్ద ఒక రాజకీయపరంగా నిర్మాణం. వారి ప్రచార ఫలితమేమంటే, శాస్త్రీయ తిలవందలు వారు దృష్టి తమ సమస్య వైపుకు ఆకర్షించబడింది. ఉత్తర దక్షిణ దేశాలవారు ఒకరి సంస్కృతిని ఒకరు అంగీకరించి, ఒకరి ఆచార వ్యవహారాలను అంగీకరించి తెలుసుకొని ఒకరి భాషను అంగీకరించి పరస్పరం అభ్యసించకపోతే, జాతి జీవితంలో పెద్ద లోటు ఏర్పడుతుందని పెద్దల చాలామంది అర్థం చేసుకొన్నారు. దానికి సరిలేనంగానే 1961లో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో త్రిభాషా సూత్రం రూపొందించబడింది. భారత దేశంలో సూత్రాన్ని ఆమోదించింది. ప్రతి రాష్ట్రం ప్రభుత్వాలు సూత్రాన్ని తమతమ ప్రభుత్వాలు యాజమానాన్ని అమలులో పెట్టడానికి ప్రయత్నం పారంభించాయి. హిందీ ప్రాంతాలలో—ముఖ్యంగా— ఉత్తర ప్రదేశ్‌లో—దక్షిణ భాషా ప్రచారానికి 1961 లో బలంగా ఆందోళన జరిగింది. దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఢిల్లీ శాఖ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి ఈ విషయంలో బాగా సహాయం చేయడం ప్రారంభించింది. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ విద్యా శాఖవారి రెండు లక్షల రూపాయలు ఇచ్చినట్లు సమాచారం. ఉత్తర ప్రదేశ్‌కి కేంద్రాలలో—బస్తీలో కేంద్రాలలో రెండు— రెండు దక్షిణ భాషలు నేర్చుకోడానికి పాఠశాలలు నిర్మాణం చేయించింది. ఇక్కడ కేంద్రాలలో తెలుగు, నిజం కేంద్రాలలో తమిళమే కాకుండా కేంద్రాలలో కన్నడమూ తరగతులు నడుస్తున్నవి. ప్రతి సంవత్సరం రెండు వందల నుండి రెండు వందల వందలవరకు తమిళమూ వంద వందల కన్నడమూ నేర్చుకొంటున్నారు. తెలుగు తరగతులు నడిపించడానికి ఆంధ్ర ప్రభుత్వం ముగురు ఉపాధ్యాయులను కేంద్రాలలో—బస్తీలో కేంద్రాలలో రెండు— రెండు దక్షిణ భాషలు నేర్పించడానికి ఏర్పాటు చేసింది. మిగిలిన కేంద్రాలలో పాల్గొంటున్నవి ఉపాధ్యాయులు తరగతులు నడుపుతున్నారు. ఈ విద్యార్థులు ఉపయోగించే పుస్తకాలు కొరకు యు. పి. ప్రభుత్వం డిప్లొమా పరీక్ష ఒకటి ప్రారంభించింది. రెండు సంవత్సరాల తరగతులకు పోజరగే నవార డిప్లొమా పరీక్షలో కూర్చొన్నవారికి అర్హులుగా నిర్ణయించబడ్డారు. మొదటి సంవత్సరం పాఠాలలో పరీక్ష జరుగుతుంది. రెండవ సంవత్సరం అంతంలో డిప్లొమా పరీక్ష జరుగుతుంది. డిప్లొమా పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు రెండు వందల రూపాయిలు నగదు బహుమతి లభిస్తుంది. అంతేగాక ఉద్యోగం మార్కులు కలిసిన మొదటి వరుసలో యు. పి. ప్రభుత్వం తన ఖర్చు మీద యూ భాషా ప్రాంతాలకు పంపిస్తున్నది. ఎప్పుడెప్పుడే యు. పి. ప్రజల దృష్టి ఈ ఉద్యమం వైపుకు ఆకర్షింపబడుతున్నది రెండు మూడు సంవత్సరాలలో దక్షిణ దేశ భాషల వ్యాప్తి యు. పి. లో తీవ్రమైన కృషి ప్రారంభమయ్యే సూచనలు బాగా కనిపిస్తున్నవి. డిప్లొమా పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ భాషాజ్ఞానాన్ని పెంచుకోవడానికి అభివృద్ధి చేసుకొంటామని కోరడం వలన దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఢిల్లీ శాఖ యు. పి. ప్రభుత్వం వారి కోరిక ప్రకారం తెలుగు కోవిద, తమిళ కోవిద పరీక్షల ప్రారంభించింది. రెండుసార్లుగా కోవిద పరీక్షలుగూడా జరిగినవి. ఈ సంవత్సరం కోవిద పరీక్షలో ఉత్తీర్ణులైన నలుగురు విద్యార్థులను తమిళ ప్రాంతానికీ, నలుగురు విద్యార్థులను తెలుగు ప్రాంతానికి యు. పి. ప్రభుత్వం పంపిస్తున్నది. ఆ విద్యార్థులు, తమిళ, తెలుగు ప్రాంతాలలో మూడు నెలలు ఉండి తమ భాషా జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొంటారు. యు. పి. గవర్నరు శ్రీ గోపాల రెడ్డిగారు గూడా ఈ ఉద్యమంలో ఎక్కువ ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. వారి కృషి ఫలితంగా హిందీ ఎం. ఏ. పరీక్షలో ఉత్తీర్ణులైన ఎనిమిది మంది విద్యార్థులు ఆంధ్ర, అణ్ణామలై, ధార్వాడ్ తిరువనంతపురంలో తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం నేర్చుకోవడానికి యు. పి. నుండి పోయినారు. వారి ప్రచారం చాలా ఉత్సాహకరంగా ఉన్నది. దక్షిణ భారత హిందీ ప్రచార సభ, ఢిల్లీ శాఖ చేస్తున్న కృషి పలించే సూచనలు బాగా కన్పిస్తున్నవి. అయితే యు. పి. ప్రభుత్వమూ, హిందీ సభ ఢిల్లీ శాఖ ఈ కృషిలో చాలా ఆటంకాలను ఎదుర్కొంటున్నది. హిందీ ప్రాంతీయులకు దక్షిణదేశ భాషలు నేర్చుకోవడానికి ఉపయోగించే పుస్తకాలు లేవు. వ్యాకరణ పుస్తకాలు లేవు. ఉపయోగించే ఉపయోగించే దక్షిణ నరేలు గానీ, అనువాద పుస్తకాలుగానీ లేవు. దక్షిణ దేశ భాషలో అందుకు తగిన కృషి ఇంతవరకు జరగలేదు. ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలు ప్రచురించిన పాఠకాలు ప్రస్తుతం ఉపయోగించడం జరుగుతున్నది. ఆ పుస్తకాలు విషయం దృష్టిలోగాని, భాష దృష్టిలో గానీ ఎందుకూ పనికిరావడంలేదు. దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర శాఖవారు ఈ సంవత్సరం నాలుగు పాఠకాలూ, రెండు అనువాద పుస్తకాలూ, రెండు వాక్‌రీడర్ పుస్తకాలూ అచ్చువేస్తున్నారు. మార్చినెలలో వరకు ఆ పుస్తకాలు అమ్మకానికి వస్తాయి. దక్షిణ భారత హిందీ ప్రచార సభ తమిళ పాఠాలను అచ్చువేసింది. మిగిలిన పుస్తకాలు తయారవుతున్నవి. మద్రాసు ప్రభుత్వం తమిళ పాఠకాలు 3,000 అర్థికసహాయం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర శాఖకు ఆరు లక్షల కొంత సహాయం చేయడానికి అంగీకరించింది

మద్రాసు సభ తమిళ—హిందీ, తెలుగు—హిందీ పుస్తకాలను అచ్చువేసింది. ఇంకా మంచి పెద్ద పుస్తకాలు అవసరంగా ఉన్నవి. కేంద్ర ప్రభుత్వం బొమ్మల ద్వారా దక్షిణ దేశ భాషలు నేర్పించే సులభోధినులు తయారు చేయడానికి కృషి చేస్తున్నది. తెలుగు, తమిళ సులభోధినీలు తయారైనవి. ఇవి దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఢిల్లీ శాఖ నిర్వహిస్తున్నది. ఇంతవరకు జరిగిన పని ప్రోత్సాహకరంగా ఉన్నది. ఇంతకు ముందు పనికి ఇంకా ఎక్కువగా ఉన్నవి. ఇవి దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఢిల్లీ శాఖ నిర్వహిస్తున్నది. ఇంతవరకు జరిగిన పని ప్రోత్సాహకరంగా ఉన్నది. ఇంతకు ముందు పనికి ఇంకా ఎక్కువగా ఉన్నవి. కేంద్ర ప్రభుత్వం బొమ్మల ద్వారా దక్షిణ దేశ భాషలు నేర్పించే సులభోధినులు తయారు చేయడానికి కృషి చేస్తున్నది. తెలుగు, తమిళ సులభోధినీలు తయారైన

హైదరాబాద్‌లో సూపర్ బజార్ త్వరలో

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జనవరి 27: ఇక్కడ సూపర్ బజార్, "కల్పలత" స్థాపించబడి జరిగిన అనంతరం నిదాని కాలంలో పొదుపు చేసిన సేవను, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న అభినందించారు.

కల్పలత ప్రథమ వార్షిక ఉత్సవం సందర్భంగా మొదటిసంవత్సరంలోనే, కల్పలత వ్యాపారం రు. 1 కోటి ప్రమాణం దాటినందుకు ముఖ్యమంత్రి ప్రశంసించారు. సగటున రోజు లందరికీ "కల్పలత" ద్వారా ప్రయోజనం చేకూరినప్పుడే, సూపర్‌బజార్ సమగ్రమైనదిగా, పరిపుష్టమైనదిగా రూపొందగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు.

ముఖ్యమంత్రి సూపర్ మార్కెట్లలో స్వయంసేవా (సెల్ఫ్ సర్వీస్) విభాగం ప్రారంభించారు. ఈ స్వయంసేవా విభాగం విజయవంతం కావాలని ఆయన పేర్కొన్నారు.

సహకారమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించుతూ, పనియోగాలార్థ ఉద్యమం అభివృద్ధి చేయుటం అవశ్యకమని పేర్కొన్నారు.

సూపర్‌బజార్‌కు నాణ్యత గల సరుకులు సప్లయి కావటానికి వనస్పతి తయారీదారు ప్రాసెసింగ్ విభాగాలు వెలకొల్పాలని పేర్కొన్నారు. సహకార సంఘాల రిజిస్ట్రార్, సూపర్ బజార్ అధ్యక్షుడు శ్రీ ఇ. వి. రామరెడ్డి మాట్లాడుతూ, సికింద్రాబాద్, కర్నూలు, రాజమండ్రి, వరంగల్లు, విజయవాడ, గుంటూరులలో యీ సంవత్సరం సూపర్‌బజార్లను వెంకొల్పే ప్రయత్నాలు జరుగుతున్నవని పేర్కొన్నారు.

—:o:—

సిసిలీలో తిరిగి తీవ్ర భూకంపం

పెక్కుమందికి గాయాలు; కొందరి మృతి

పాలెర్మో సిసిలీ, జనవరి 25: పశ్చిమ సిసిలీలో నేడు తీవ్రభూకంపం సంభవించగా పెక్కుమంది గాయపడ్డారు. కొందరు మరణించినట్లు కూడా తెలుస్తున్నది.

జనవరి 15న సంభవించిన భూకంపంలో పూర్తిగా నాశనమై పోయిన జిబెల్లినాలోని ఒక పోలీసు స్టేషన్ నేడు సంభవించిన భూకంపంవలితంగా మరణించినట్లు, రేడియోద్వారా వార్త తెలిసిందని (తపాటీనద్ద పోలీసులు చెప్పారు. (యు. ఎన్. ఐ)

పాలెర్మోకు సుమారు 20 మైళ్ళ పశ్చిమంగావున్న పట్టణికోలో భూకంపం తాకిడి తగిలినప్పుడు సుమారు 25 వేలమంది ప్రజలు భయకంపితులై వెళ్ళాచెదురుగా పారిపోయారు.

న్యూఢిల్లీ, జనవరి 27: తూర్పు పాకిస్థాన్‌లో వేర్పాటు ఉద్యమం తీవ్ర రూపం తరంచినదని పాకిస్థాన్ దేశీయూంగ వ్యవహారాల మంత్రి అంగీకరిస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసిన దృఢంగా ఎదుర్కొనగలదని ప్రకటించారు.

ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవాలు

రాష్ట్రపతిచే సైనిక వందనం స్వీకరణ: లక్షలాది ప్రజల సందర్శన

న్యూఢిల్లీ, జనవరి 27: జాతి సమైక్యతకు, బలానికి నిదర్శనంగా నిన్న రాజధానిలో ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలను లక్షలాది ప్రజలు ఆనందోత్సాహాలతో వీక్షించారు. ఈ ఉత్సవాలకు రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, ముఖ్య అతిథులైన సోవియెట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్, యుగోస్లావియా అధ్యక్షుడు టిటో హాజరైనారు.

రాజపథ్‌పై ఆకర్షణీయంగా వేదికను అలంకరించారు. ఈ వేదికమీద రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నిలబడి సైనిక దళాలు, ఎన్. సి. సి. కేడెట్లు, విద్యార్థులు మొత్తం సుమారు ఐదువేలమంది వాద్యబృందాలతో చేసిన విన్యాసాన్ని, సైనిక వందనాన్ని స్వీకరించారు.

నిన్న ఉదయం నుంచి ప్రజలు తండోపతండాలుగా విజయచౌక్‌నుంచి, చరిత్రాత్మకమైన ఎర్రకోటవరకుగల పదిమైళ్ళ పొడవునా వారులుతీరి నిలబడి, రిపబ్లిక్ దినోత్సవ ప్రదర్శనాన్ని తిలకించారు.

రాజపథ్‌పై జరిగిన ఉత్సవానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్‌లు పదినిముషాలు ముందుగానే హాజరైనారు.

సరిగ్గా 9 గంటలకు రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ స్వాగతం చెప్పారు. సరిగ్గా పదిగంటలకు రాష్ట్రపతి జాకీర్ హుసేన్ నల్లని షేర్వాణి, గాంధీ టోపీ, తెల్లని చురిదార్ ధరించి మార్షల్ టిటోతోకలసి గుర్రపు బగ్గీలో వచ్చారు.

రాష్ట్రపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగానే రాష్ట్రపతి అంగరక్షకులు, వాద్య బృందాలు వందనమాచరించాయి. ఉదయం 9—30 గంటలకు 31 తుపాకులు వందనం చేశాయి. అప్పుడు రెండు గంటల పరేడ్ ప్రారంభమైంది.

కవాతు జరిపిన త్రివిధ బలాల సైనిక దళాలకు పరేడ్ కమాండర్ మేజర్ జనరల్ డి. జి. ఆర్. రజ్వాడే నాయకత్వం వహించారు. ఈ సందర్భంలోనే ధైర్యసాహసాలు ప్రదర్శించిన ఆరుగురు యోధులకు రాష్ట్రపతి అశోక చక్ర పతకాలు బహూకరించారు.

ఇంతకు ముందెన్నడూ కని ఎరుగనంతగా 136 విమానాలు అద్భుతంగా విన్యాసాలు చేశాయి.

రక్షణదళాలు ప్రథమంగా భూమినుంచి ఆకాశంలోకి ప్రయోగించే గైడెడ్ రాకెట్‌ను ప్రదర్శించాయి.

రాష్ట్రపతి వెనుకభాగంలో వేదికమీద, ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, కేబినెట్ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, దౌత్య ప్రతినిధులు, విదేశీ అతిథులు ఆసీనులయ్యారు. వీరిలో టిటో పక్క సోవియట్ బొవంకా బ్రాల్, కోసిగిన్ కుమార్తె శ్రీమతి ఎల్. ఎ. గ్విషియాని, శ్రీమతి ఇందిరాగాంధి పెద్దకుమారుడు రాజీవ్ గాంధి ప్రభృతులు వున్నారు.

సుమారు 2500 మంది సైనికులు, సైన్యాధికారులు పరుగునా కవాతు చేశారు. అగ్రభాగాన ఏదాతిదళం, దానివెనుక ఒంటెదళం, గంగా, జైసల్మేర్, రైసినా దళాలు పరుగునా నడిచాయి. ఆ తర్వాత భారత్‌లో తయారైన 'విజయంతి' టాంకులు, ఇతర రకాల టాంకులు నడిచాయి.

మొదట వివిధ ప్రాంతాలకు చెందిన పదాతి దళాలు, వాటి వెనుక నౌకాదళం, తర్వాత విమానదళం, ఆ తర్వాత ప్రాంతీయ సైనిక దళం నడిచాయి.

ఎన్.సి.సి. బాలికల గైడ్స్, బాలురస్కౌట్స్, సముద్ర కాడెట్స్, ఢిల్లీ అగ్నిమాపకదళం కూడా కవాతులో పాల్గొన్నాయి.

నీటి తర్వాత అందంగా అలంకరించబడిన ఏనుగులు కవాతు చూచే ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, హర్షధ్వానాలు చేశారు.

ఈ ఏనుగులపై భారతీయ శిశుసంక్షేమ మండలి బహుమతులు స్థాపించిన బాలబాలికలు అధిరోహించారు. ఆ తర్వాత వివిధ రాష్ట్రాల లఘుచిత్రాలు, సంస్కృతి తెలిపే చిత్రాలుకల శకటాలు నడిచాయి.

సుమారు రెండు వేలమంది బాలబాలికలు జాతీయ పతాకాలు చేతబూని దేశభక్తి గీతాలు పాడుతూ, కవాతు చేశారు. అనంతరం దేశంలోని అన్నిప్రాంతాలకు చెందిన జానపద నృత్య బృందాలు తమ తమ నృత్యరీతులు ప్రదర్శిస్తూ నడిచాయి.

విమాన విన్యాసాలలో రష్యన్ భారీరవాణా విమానాలు, కాన్‌బెర్రా, ట్రాన్‌సానిక్, స్నాట్, మిస్టరీ, హంటర్ విమానాలు పాల్గొన్నాయి. తీన్‌మూర్తి భవన్‌లో

స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగావున్న కాలంలో నివాసభవనమైన 'తీన్‌మూర్తి'ని నిన్న ప్రథమంగా రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా దీపాలంకరణ చేశారు.

బీహార్ మంత్రివర్గం రాజీనామా

గవర్నర్ ఆమోదం

పాట్నా, జనవరి 25: శాసనసభలో విశ్వాస రాహిత్య తీర్మానం గడ్డంపట్ల, బిహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్‌సిన్హా సమర్పించిన రాజీనామాను గవర్నర్ ఆమోదించారు.

ప్రత్యామ్నాయం ఏర్పాట్లు జరిగేవరకూ ప్రస్తుత మంత్రివర్గం అధికారంలో కొనసాగవలసిందిగా ఆయనను గవర్నర్ కోరారని తెలుస్తున్నది.

నేడు జరిగిన హోటింగ్‌లో సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ కుంజలాల్ సర్దార్ హాజరు కాలేదు.

మహామాయ ప్రసాద సిన్హా వ్యాఖ్యానం

శాసన సభలో ఆవిశ్వాస తీర్మానంపై జరిగిన హోటింగు ఫలితాన్ని గూర్చి ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా వ్యాఖ్యానిస్తూ 'ప్రజాస్వామ్యం హత్య చేయబడింది. బహిరంగ లంచం, అవినీతి, బలాత్కారం, వ్యక్తుల అపహరణ, కాల్పులు, తదితర అమానుష చర్యల ఫలితమే ఈ హోటింగు" అని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ అధికారం అంతా తమ చేతిలో వున్నప్పటికీ తాము ఆనీతి చర్యలకు పాల్పడలేదని ఆయన చెబుతూ తప్పు ఒప్పు అన్న విజయే నిర్ణయించాలని అన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావటానికి కాంగ్రెస్ చేసే ప్రయత్నాన్ని ప్రజలు గమనించాలి అని శ్రీ సిన్హా హెచ్చరించారు.

కాంగ్రెస్ శాసిత్రల్ ప్రభుత్వం నిర్మాణి ఎన్నటికీ అతి ఎక్కువకాలం కొనసాగదనీ, మధ్యంతరమైన పరిణామాలు జరుగుతాయనీ శ్రీ సిన్హా అన్నారు.

ప్రజాస్వామ్యం నిలబడ్డాలంటే పరిస్థితులు చక్కని తీరాలని శ్రీ సిన్హా స్పష్టం చేశారు.

శాసన సభ సమావేశమైన అనంతరం కాంగ్రెస్ నాయకుడు శ్రీ మహేష్ ప్రసాద్ సిన్హా భవనంనుంచి, శాసిత్రల్ కార్యాలయం నుంచి వందలాది ప్రజలు చేరి జయజయధ్వనాలు చేశారు.

బీహార్‌లో కాంగ్రెసేతర ప్రభుత్వం పతనం కావటంపై వ్యాఖ్యానించవలసిందిగా లక్నోలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌ను కోరగా "మనంతో సహకరిస్తున్నాను" అని అన్నారు.

"ఈ పరిణామం వూహించినదే. కొత్తది కాదు" అని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ సి. బి. గుప్త అన్నారు.

భారతదేశానికు చిక్కులు కల్గిస్తున్న విదేశాలు

తమ చర్యలు మానుకోవాలని రష్యా ప్రధానమంత్రి కొసిగిన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 26: భారత దేశం శాంతియుతంగా మనగలగాలని తమ దేశం వాంఛిస్తున్నదని సోవియట్ ప్రధాని మంత్రి శ్రీ అలెక్సీ కొసిగిన్ నేడు ఉద్ఘాటించారు.

"భారత దేశాన్ని చిక్కులు పెడుతున్న పిశాచాలవారు ఆ పని మానుకోవాలని మేము కోరుతున్నాం" అని కూడా శ్రీ సిగిన్ భారత్—సోవియట్ సాంస్కృతిక సంఘంవారు తమ గౌరవార్థం ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ అన్నారు.

భారత్—సోవియట్ మైత్రి "సుస్థిరమైనది"నని శ్రీ కొసిగిన్ పునరుద్ఘాటించారు. రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా భారత ప్రజానీకానికి అభినందనలు తెల్పుతూ, భారత సప్త సంవత్సరాలలో పరిఢవిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

"భారతదేశం ఆర్థికస్వయంపోషకత్వం సాధించాలని, అందులకు తగిన సహకారాలు ధారాళంగా అభించాలని మేము కోరుకున్నాం" అని ఆయన అన్నారు.

వియత్నాంలో జరుగుతున్న యుద్ధాన్ని గూర్చి, పశ్చిమాసియాలో ఇజ్రాయిల్ "దురాక్రమణ"గూర్చి, గ్రీస్‌లో "ఫాసిస్టు పరిస్థితులు"గూర్చి మాట్లాడుతూ శ్రీ కొసిగిన్ ప్రసంగించారు. ఈ సంఘటనలు ప్రపంచంలోని అభ్యుదయకాముకులను హెచ్చరిక చేస్తున్నవని ఆయన అన్నారు.

సోవియట్ యూనియన్ శాంతియుత విధానానికి అంటిపెట్టి ఉన్నదని శ్రీ కొసిగిన్ తెల్పారు. "ప్రపంచంలో ఉద్రిక్తతను తగ్గించేందుకు మేము శాయశక్తులా పాటుపడతాం" అని ఆయన హామీ ఇచ్చారు.

అక్టోబరు విప్లవానంతరం సోవియట్ యూనియన్ గత అర్ధశతాబ్దంలో సాధించిన విజయాలను నిర్మాణాత్మకం చేస్తూ, కొన్ని సంవత్సరాలలో తమదేశం వెనుకంజ వేయవలసి వచ్చిందని శ్రీ సిగిన్ అంగీకరించారు. "మేము ఇబ్బందులు పడ్డామనగా పరాజయం మాత్రం సంతరించలేదు" అని ఆయన ఉద్ఘాటించారు.

గత 50 సంవత్సరాలలో కలిగిన పరిణామాలు వలసత్వాన్ని, సామ్రాజ్యవాదాన్ని దెబ్బతీసింతగా ప్రపంచాన్ని పూనికసేసినవని శ్రీ కొసిగిన్ అన్నారు. సోవియట్ యూనియన్, పరిపక్వమైంది. విముక్తి పొందిన ఇతర దేశాలు "మనవిజయాలు" సాధించినవని తెల్పారు.

సోవియట్ "సామ్రాజ్యవాదులు" తమ చర్యలు కొనసాగిస్తున్నప్పటికీ, సోవియట్ ప్రభుత్వం ఆచరిస్తున్న శాంతియుత విధానాన్ని ప్రపంచంలోని పక్షరాజ్యాలు బలపరుస్తున్నవని ఆయన తెల్పారు. ప్రత్యేకించి భారతదేశంలో తనకుగల స్నేహబంధాలను పటిష్టం చేసుకొనడానికి సోవియట్ యూనియన్ శాయశక్తులా కృషిచేయగల దన్నారు.

అక్టోబరు విప్లవపు 50వ వార్షికోత్సవాలలో పాల్గొనేందుకు భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవల సాగించిన పర్యటన ప్రస్తావించి, ఆమె సర్వజనుకు తమ దేశం ప్రజలు ఎంతో ఆనందించారని, ఉభయ దేశాలమధ్య వృద్ధిచెందుతున్న మైత్రికి అది ఒక చిహ్నమని శ్రీ కొసిగిన్ అన్నారు.

భారత—సోవియట్ సాంస్కృతిక సంఘం, లభియ దేశాల మధ్య సంబంధాలను పెంపొందింప చేయడంలో నిర్వహిస్తున్న పాత్రను ఆయన ప్రశంసించారు. ఆ సంస్థ కార్యకలాపాలు తమ దేశంలో మంచి ఆదరణ కలుపుని, ఈ నాటి ఉత్సవానికి తమను ఆహ్వానించి పాలుగుపుచ్చుటలో "జలవంతంగా స్నేహ నిధి ఉండే పరిచేసి" ఆయన అన్నారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ కె. పి. ఎస్ మీనన్, శ్రీ సిగిన్‌ను "రాష్ట్రపతి ప్రముఖుడు" గాను, "బాధలు తగ్గించి శాంతి ఉపశమనానికి" శాంతిని తెచ్చిపెట్టిన వ్యక్తిగాను, అభివర్ణించారు.

నాటక శిక్షణ తరగతులు

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం ఆధ్వర్యంలో ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25: ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడు తున్న నాట్య విద్యాలయం వారి నాటక శిక్షణ తరగతులు యీ నెల 20 న తెనాలి విద్యాలయ ఆవరణలో, అనాటివారి హైదరాబాద్ కేంద్రం డైరెక్టరు శ్రీ గ. బాలసుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం జరిపారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన అనుకరణ ఆదీ అది నాటక సమాజం నుంచి యేర్పడింగా నాటక కళగా పరిణమిస్తుందో, సోదాహరణంగా వివరించారు. ఉత్తమ నాటక రంగానికి ప్రధానాంగాలయిన నాటక రచన, నటీనటుల నిర్మాణం, రిహార్సల్సు, రంగస్థల నిర్మాణం, ప్రదర్శన మొదలయిన నాటక విషయంలో మానవసహజ శ్రద్ధ ఎట్టిదో వివరీకరించారు. నాటక కళను శ్రద్ధాసక్తులతో అభ్యసించ వే రంగస్థలానికి ప్రత్యేక శోభలు చేకూర్చవలసిందిగా విద్యార్థులను ఉద్బోధించారు.

శ్రీ ఎ. ఆర్. కృష్ణ మాట్లాడుతూ, నాటక లక్షణ గరపటానికి నాట్య విద్యాలయం చేస్తున్న కృషిని వెలయజేశారు.

అధ్యక్షులతో యీ కళను అభ్యసించ వలసిందిగా ఆయన విద్యార్థులను కోరారు.

బొంబాయి నగరంలో జౌళిమిల్లుల కార్పొరేషన్

న్యూఢిల్లీ, జనవరి 27: బొంబాయిలోని కుభాయిట్ పారిశ్రామికవేత్తల సహకారంతో ఒకటిరెండు పరిశ్రమలు ఏర్పాటుచేసే పథకాన్ని, జౌళిమిల్లుల కార్పొరేషను నెలకొల్పే పథకాన్ని మొన్న కేంద్రప్రభుత్వం అత్యవసర స్థితిలో ఆమోదించింది.

ఈ జౌళి మిల్లుల కార్పొరేషను రు 1కోటి పెట్టుబడితోనూ, కేంద్రం ఆంధ్ర మంత్రి కోటిరూపాయల పెట్టుబడితోనూ ప్రారంభం అవుతోంది.

'ప్యూబ్లో' విడుదలకు అమెరికా విజ్ఞప్తి

భద్రతా మండలిలో వాగ్వివాదం

న్యూఢిల్లీ, జనవరి 27: ఉత్తరకొరియా స్వాధీనం చేసుకొని తమ గూఢచారినౌక 'ప్యూబ్లో'ను, కూడా సిబ్బందిని విడుదల చేయించడానికి తయారుగా వున్నట్లు ఉత్తరకొరియా సోమవారంలో అమెరికా విజ్ఞప్తి చేసింది. కాని ఉత్తరకొరియా యీ ఆరోపణ ఉత్తరకొరియా ప్యూను బలవరుస్తూ, అమెరికా వాదాన్ని పూర్తిగా ఖండించింది.

ఈ విషయమై, అమెరికా, దక్షిణ కొరియా తీవ్ర దోరణితో వాగ్వివాదం జరిగిన తర్వాత మండలి అధ్యక్ష స్థానంలో ఫ్రెంచ్‌రాయబారి (పాకిస్థాన్) నిన్న రాత్రి 10.30 గంటలకు సమావేశాన్ని వాయిదా వేశారు.

అనంతరం ఈ సమస్యపై మండలిలో చర్చ జరగకుండా నిరోధించాలని అష్టా చేసిన ప్రయత్నం విఫలమైంది.

దక్షిణకొరియాలోని అమెరికా పౌరులను వెంటనే లేదా అన్న విషయమై వోటింగు జరుగకూడదని అనుకూలంగా 12, ప్రతికూలంగా మూడు వోట్లు రాగా రష్యా యత్నం ఫలించలేదు.

కొరియాలో అమెరికా దురాక్రమణ చర్యలు కొనసాగిస్తున్నదని సోవియట్ ప్రతినిధి ప్లాంట్ డి. సెలోవోర్ సత్యగా వాదించారు.

ఈ సమస్యను అజెండాలో చేర్చరాదని వోట్లు చేయాలని రష్యా, హంగరీ, అల్జీరియాలు వాదించారు.

శ్రీ గోపాలరెడ్డి

హైదరాబాదు జనవరి 25: ఉత్తర ప్రదేశ్ గవర్నరు డాక్టర్ బి. గోపాలరెడ్డి ఘాజియాబాదు నుంచి రైలులో ఈనెల 30 న సికింద్రాబాదుకు వస్తారు. ఫిబ్రవరి 3 న రైలులో కాకినాడ వెడతారు. హైదరాబాదులో రాజ భవన్‌లో బసచేస్తారు.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు: ఉ॥ 7, మ॥ 1_50, సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1_30, సా॥ 6, రా॥ 9.]

సోమవారం, జనవరి 29

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 6—30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 గీత 7.45 సూక్తిముక్తావళి 7.50 జపారు ధరలు.

12.30 కార్మికుల కార్యక్రమము 1.00 హేమేశ్వరరావు: వీణ 1.40 చిత్రసీమ 2.00 గానసుధ.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 ముఖ్యప్రకటనలు 6.30 వ్యావసాయిక విషయాలు 7.15 మహాత్ముని స్వీయచరిత్ర 7.30 చిత్రసీమ 7.45 నేరాన తరంగిణి 8.00 విశ్వవిద్యాలయాలకు 8.45 చిత్రసీమ 9.30 కుటుంబం—చర్చ, 9.45 స్వరతరంగిణి 10.40 జనగణమన.

హైదరాబాద్—బి

కడప (333.3 మీ)

విశాఖపట్నం (322.6 మీ)

సా. 5.55 నుండి రా. 10.40 వరకు

(283 మీ)

మ. 2.00 తబ్లా 2.20 సుగమసంగీతం రా. 8.30 చిత్రమాలిక 9.30 ముఖ్య సంగీతం 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 జపారు ధరలు 6.55 విశ్వసంగీతం 7.45 సంగీతశిక్షణ.

మ. 11.45 ఉచిత పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 చిత్ర తరంగిణి 2.01 వాద్య సంగీతం

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయవార్తలు 6.15 లలితసంగీతం

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయవార్తలు 6.15 లలితసంగీతం 6.30 గానసుధ 6.45 గాంధిజీ ఆత్మకథ 7.15 పంటసీమలు 7.45 నేరాన తరంగిణి 8.00 విశ్వవిద్యాలయాలకు 8.45 లలిత సంగీతం 9.45 స్వరతరంగిణి 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.05 భక్తి రంజని 6.30 సేవ కార్యక్రమనివరణ 6.35 అరుణోదయం 6.45 మధ్యాహ్న 7.30 వేణువు 8.46 చిత్రగానం 9.15 సెన్సెస్ సిలో 9.45 సంగీతబాణి

మ. 11.55 ప్రాంతీయ పెంపుదిగల 1.00 కార్మికుల కార్యక్రమము 1.30 స్త్రీల కార్యక్రమము 1.40 వాద్యగోష్ఠి 1.46 చిత్రగానం

సా. 5.30 సంగీత పాటము 5.45 పెల్లిన్నై 6.00 విరామసంగీతం 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు 8.10 శ్రోతలు కోరిన పాటలు 9.25 విరామసంగీతం 9.30 గాంధిజీ ఆత్మకథ 9.45 రాగం, తానం, పల్లవి 10.30 చిత్రగానం 12.00 జనగణమన.

—:o:—

నల్గొండ జిల్లాలో బకాయిలాల వసూలు

జిల్లా కలెక్టర్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 25: నల్గొండ జిల్లా పరిషత్ స్థాయీ సంఘం సమావేశం మొన్న సోమవారంనాడు జిల్లా కలెక్టర్ శ్రీ చంద్రమౌళిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

సమావేశం ప్రారంభమైన సమీప చక్కెర ఫ్యాక్టరీ బకాయిలను వసూలు చేసినట్లు శ్రీ రెడ్డి చెప్పారు.

బకాయిలను, వసూలు చేసే పంచాయితీ సమితులకు ప్రోత్సాహకాలను యివ్వడం జరుగుతుందన్నారు. బకాయిల వసూలులో పురోగతిని సాధించిన పంచాయితీసమితులకు వివిధ పథకాల క్రింద అదనపు మొత్తాలను మంజూరు చేయడానికి కలెక్టర్ అంగీకరించారు. మోటుకూరు, భువనగిరి బ్లాకుల కృషి సంతృప్తికరంగా వున్నదని, అందుచేత అప్పు సైలు ఆయిల్ ఇంజన్లను, మోటారు పంపుసెట్లను సప్లయి చేసేందుకు ఈ బ్లాకులకు ప్రోత్సాహకర్యగా అదనంగా ఆరు వేల రూపాయలను మంజూరు చేశామని ఆయన తెలిపారు.

ఈ జిల్లాకు రూ. 18700 కేటాయించబడిందని, అదనపు మొత్తం ప్రోత్సాహకరమైనదిగా పుండగలదని ఆయన అన్నారు.

భువనగిరి పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ అచ్చమ్మరెడ్డి 1968 మేనాటికి హైబ్రిడ్ విత్తనాలను సప్లయి చేయాలని సూచించారు.

—:o:—

ఇటలీ యువతితో ప్రధాని జ్యేష్ఠ పుత్రుని వివాహం

న్యూఢిల్లీ, జనవరి 25—ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జ్యేష్ఠ పుత్రుడు శ్రీ రాజీవ్ గాంధి, 21 సంవత్సరాల వయస్సు గలిగిన ఇటాలియన్ యువతి కుమారి సోనియా మెయినోను వివాహ మాడనున్నారు.

కుమారి మెయినోను వివాహం మా ఉద్దేశాన్ని ప్రకటిస్తూ శ్రీ రాజీవ్ న్యూఢిల్లీలో ఒక మేజిస్ట్రేటుకు దరఖాస్తు పెట్టుకున్నారు. శ్రీ రాజీవ్ వయస్సు 23 సంవత్సరాలు.

పెళ్ళి వివాహ ప్రకటనను లాంఛనపూర్వకమైన ప్రకటన కొద్దిరోజుల్లో వెలువడనున్నది.

—:o:—

ప్రభుత్వ ప్రెస్ యూనియన్ సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 25:— సమస్త సంఘం వారు ప్రెస్‌యూనియన్‌లు సమ్మెతో ఉద్యోగులు పని చేస్తే, అదే పనిగా ఖాళీలు నిర్వర్తించుటకు ప్రెస్ యూనియన్ కేంద్ర సంఘం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఒక విజ్ఞప్తిని పంపారు.

స్వంత పనులకు అధికారులు ప్రభుత్వ కారులను వాడకుండా చూడాలని సమాచార సంఘం వారు కోరారు.

HERO PUTS WHEELS TO THE NATION

చరిత్ర నిర్మాణమందు భారత జాతి మేల్కొన్నది. ప్రగతి మందిరంలోనున్న స్థిరమగా పయనిస్తున్నది. ఇలాగే ముందుకు పోగలంటే, దేశంలోని వివిధ ప్రాంతములు, విభిన్న భాషలవారు యేకమై కృషిచేయాలి. జాతియ సుభిక్షం పాపిగా సాగేందుకై, హీరో సైకిల్ ఇండస్ట్రీస్ వంటివి చేయకూడా, స్వల్పమైనా మా శక్తికొలది శ్రమించి పనిచేయుచున్నాము.

HERO
The better BICYCLES



ఉత్తర్ ఏరియా:
హీరో సైకిల్ ఇండస్ట్రీస్
3. డి. రోడ్, బారియానా.
సౌత్ సెంట్రల్ ఏరియాలు:
ముంబాయ్ సేలు కార్పొరేషన్
3. డి. రోడ్, బారియానా.

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-తిగోపాలాచార్యులవారి
జీవామృత తైలం
69 సంవత్సరములనుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేటు) లిమిటెడ్
మద్రాసు-17

సోలో నియోగి పతి

తపాలా పాటములు, ప్రత్యక్షపాటములున్నూ 29 సంవత్సరముల అనుభవంగల తిరువారూర్ ఇన్‌స్టిట్యూట్, ప్రసిద్ధ ప్రఖ్యాతిగాంచిన డా. శ్రీనివాస్ DHS DEH పారిస్ డిప్లమా జర్మనీ, స్విట్జర్లాండ్ DDR గారిచే తయారుచేయబడినపాటములు—వాళాతక్కువ తాలు. వివరాలకు: పనిమాన్ హోమియో ఇన్‌స్టిట్యూట్, 334 తంబుచెట్టివీధి. మద్రాసు-1

బెజెంట్ కావలెను

ప్రతి జిల్లాలో ఆంధ్రపత్రిక దినపత్రిక సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై క్రయింపుటకు న్యూస్ ఏజంట్ కావలెను.

పూడిలక — తూర్పు గోదావరి
బలెండు సోలవరం
సికింద్రాబాద్ ఆంధ్రపత్రికి

ప్రకటన

తి. 1—1—1968 నుండి ఈదిగువ సంతకం చేసినవారి ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై క్రయింపుటకు న్యూస్ ఏజంట్ కావలెను.

N. V. S. S. నారాయణరాజు
గనవవరం, పశ్చిమ గోదావరి జిల్లా
పేపర్లు,
ఆంధ్రపత్రిక

కాలిన గాయాలను మాన్చిన బర్నాల్ బయటకు తీయండి
తెగిన చోట కూడా వేయండి



బర్నాల్ అనేమాంగా స్వస్థపరచే అంశం తెగిన చర్మాన్ని తేలికగా మాన్చుతుంది. సత్వరంగా స్వస్థపరచు బర్నాల్ స్వాస్థ్యవస్తువు బయట ఉపరితలమునే ఉంచేటట్లు తయారు చేయబడింది (చిత్రం చూడండి). అందువేత, మందు చర్మాన్ని లోతుగానే రోగక్రిములు చస్తాయి. అది రోగ సంక్రమణను అడ్డగించి, గాయములను త్వరగా మాన్చుటకు ప్రత్యేకి సాయపడుతుంది.

కాలినగాయాలు దెబ్బలకు, గీతలకు, కుట్టులకు, గాయాలకు సరిపడుతుంది బహుళావసర బర్నాల్. బర్నాల్ మందము అది ఉంటుంది. పిలలు అల్లరిచేయకుండా వేయించుకొంటారు. ఎప్పుడూ బర్నాల్ ట్యూబు ఒకటి ఇంటలో ఉంచండి.

ఇతర ఆంటిసెప్టిక్ ముఖ్యమైన విరోధకాలాము లోపల ఉన్నందున స్వస్థత బాలాకాలం పట్టుతుంది. రోగసంక్రమణ కూడా పొర్చవచ్చు.

బర్నాల్లో క్రిమినిరోధ కాంశము మందు లయిన ఉపరితలమునే తన్నందువల్ల మందు చర్మాన్ని అతనాటి రోగక్రిములు రక్షిస్తాయి. గాయాలు త్వరగా మాన్చుతాయి.

Burnol
ANTISEPTIC SOOTHING HEALING
THE MODERN TREATMENT FOR BURNS & SCALDS

బర్నాల్—గాయాలు త్వరగా మాన్చుట ఖాయం

బాట్స్ ఫూల్ డ్రగ్ కం. (ఇండియా) లిమిటెడ్

విదర్భనాయకుడు డా॥ ఆనే కాలధర్మం

ప్రముఖ స్వాతంత్ర్యయోధునికి, నిస్వార్థ ప్రజాసేవకునికి ప్రధాని ప్రభృతుల జోహార్లు

బొంబాయి, జనవరి 27: విదర్భ వృద్ధనాయకుడు, పద్మవిభూషణ్ బిరుదు గ్రహీత అయిన డాక్టర్ ఎం. ఎస్. అనే నిన్న సాయంకాలం ఇక్కడ కాలధర్మం చెందారు.

డాక్టర్ ఆనే వయస్సు 88 సంవత్సరాలు. మొన్న సోమవారంనాడు నాగపూర్‌నుంచి ఇక్కడకు వచ్చిన డాక్టర్ ఆనే తన పెద్ద కుమారుడు అయిన శ్రీ డి. ఎం. ఆనే. (బొంబాయి పారిశ్రామిక న్యాయస్థానంలో న్యాయమూర్తి) తో వుంటున్నారు.

గత మూడు రోజులనా డాక్టర్ ఆనే దగ్గు, జలుబుతో బాధపడుతున్నారు. నిన్న ఉదయం శ్వాస సరిగ్గా ఆడకపోవడంతో ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. మధ్యాహ్నమయ్యేటప్పటికి ఆయన పరిస్థితి విషమించింది.

ఆనే భౌతిక కాయాన్ని నిన్న సాయంకాలం డి. ఎం. ఆనే. నివాసానికి తరలించారు. అంత్యక్రియలు ఈవేళ జరుగనున్నాయి.

మహారాష్ట్రుల లోకనాయక్ ఆనే అని పిలుచుకునే ప్రముఖ పార్లమెంటేరియన్ డాక్టర్ ఎం. ఎస్. ఆ 1880 ఆగస్టు 29వ తేదీన జన్మించారు.

ఆయన నాగపూర్ మారిస్ కళాశాలలో విద్యనభ్యసించి 1908 లో యోత్మల్‌లో న్యాయవాదవృత్తిలో చేరారు. లోకమాన్య తిలక్‌కు కుడి భుజంగా వున్న డాక్టర్ ఆనే పెక్కు సంవత్సరాలపాటు భారత హోంరూల్ లీగ్‌కు ఉపాధ్యక్షునిగా పని చేశారు.

1921 నుంచి 1930 వరకు బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి అధ్యక్షులుగా వున్నారు.

1924 నుంచి 25 వరకు 1931 నుంచి 34 వరకు కాంగ్రెస్ కార్యవర్గం సభ్యులుగా కూడా వున్నారు. మహాత్మాగాంధి 1933 సంవత్సరంలో ఆ. ను భారతజాతీయ కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షునిగా నియమించారు. అప్పుడే ఆనే అటవీ సత్యాగ్రహోద్యమాన్ని నిర్వహించి అరెస్టు అయ్యారు.

1924 లో కేంద్ర శాసన సభకు (యిప్పటి లోక్‌సభ) ఎన్నికయి మూడు పర్యాయాలు తన స్థానాన్ని నిలబెట్టుకొన్నారు. డాక్టర్ పదనవోహన్ మాలవియానాయకత్వాన గల కాంగ్రెస్ జాతీయవాద పక్షానికి ఆయన ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు.

డాక్టర్ ఆనే 1941 లో వైస్రాయ్ కార్యనిర్వాహక మండలిలో చేరి భారతీయ విదేశీ వ్యవహారాల శాఖాధిపత్యాన్ని స్వీకరించారు. కేంద్ర శాసనసభకు నాయకుడుగా వ్యవహరించారు. క్విట్ ఇండియా ఉద్యమం సమయంలో బ్రిటిష్ ప్రభుత్వపు అణచివేత చర్యలను సమర్థించే అతి క్లిష్టమైన బాధ్యతను ఆ నాడు ఆయన నిర్వహించవలసి వచ్చింది.

1943 లో మహాత్మా గాంధి నిరశన వ్రతం చేసినప్పుడు డాక్టర్ ఆనే, సర్ సైఫ్. పి. మోడి, సర్ ఎన్. ఆర్. సర్కార్‌లతో పాటు బ్రిటిష్ ప్రభుత్వ విధానానికి నిరసనగా వైస్రాయ్ కార్యనిర్వాహక మండలికి రాజీనామా యిచ్చారు.

ఆ తర్వాత కొంత కాలం పాటు సింహళంలో భారత హైకమీషనర్‌గా నియమితులయ్యారు.

1948 నుంచి 52 వరకు బీహార్ గవర్నరుగా పని చేశారు. అయితే తీవ్ర అస్వస్థత మూలంగా ఆ పదవిని త్యజించారు. రెండేళ్ళ పాటు శయ్యాగ్రస్తులయ్యారు. ఆ కాలంలోనే లోకమాన్య తిలక్ జీవిత చరిత్రను ఆయన సంస్కృతంలో వ్రాశారు.

1958 లో మహారాష్ట్ర ఏర్పాటయిన పుడు ప్రత్యేక విదర్భరాష్ట్రం కోసం ఆయన ఒక ఉద్యమం నడిపారు.

1959 లో లోక్‌సభకు ఎన్నికై 1967 వరకు ఆ స్థానాన్ని నిలుపుకొన్నారు. 1967లో ఒక కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో నాగపూర్ నియోజకవర్గంలో ఓడిపోయారు.

దేశభక్తుడు ఆనే: ప్రధాని జోహార్లు

న్యూఢిల్లీ, జనవరి 26: డాక్టర్ ఎం. ఎస్. ఆ ఉన్నతమైన దేశభక్తి భావాలు, వ్యక్తిత్వం గల వ్యక్తి అని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి జోహార్లు అర్పించారు. "డాక్టర్ ఆ మృతి శరాఘాతమైనది. దేశానికి ఆయన చేసిన సేవలకు గుర్తుకు రాష్ట్రపతి ఈవేళ ఉదయమే ఆయనకు పద్మవిభూషణ్ బిరుదాన్ని యిచ్చి సత్కరించారు అని ప్రధాని తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

నాయక్ సంతాపం

బొంబాయి, జనవరి 26: విదర్భ వృద్ధ నాయకుడు డాక్టర్ ఆనే మృతిపట్ల మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ తన విచారాన్ని వ్యక్తం చేశారు. ఏటికి ఎదురీదడానికయినా వెనుకంజ వేయనటువంటి వారని డాక్టర్ ఆనేకు ఆయన జోహార్లర్పించారు.

దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ ఒక సంతాప సందేశాన్ని పంపిస్తూ, డాక్టర్ ఆ ఆశయాల విషయంలో రాజీకి రానటువంటి, ఇదమిత్థంగా విశ్వాసాలు కల వ్యక్తి అని అన్నారు. స్వార్థరహితమైన ప్రజా సేవకుని దేశం కోల్పోయింది అని ఆయన చెప్పారు.

వృద్ధ స్వాతంత్ర్యయోధులలో డాక్టర్ ఆనే ఒకరని బీహార్ మాజీముఖ్యమంత్రి శ్రీ తి. బ. సహాయ్, డాక్టర్ ఆనే ప్రముఖ దేశభక్తుడని బీహార్ మాజీ ముఖ్యమంత్రి పండిట్ బినోదానంద్ ఝా, డాక్టర్ ఆన్ మృతితో దేశానికి మరింత దైన్యం సంభవించినదని బీహార్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ మహేష్ ప్రసాద్‌సిన్హా తను సంతాప సందేశములలో పేర్కొన్నారు.

రాజకీయ విభేదాలమూలంగా వ్యక్తిగత సంబంధాలు చెడిపోవడాన్ని అనుమతించని రాజకీయ వేత్తలలో ఆ ఒకరని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ అన్నారు.

గౌహతిలో అల్లర్లు: కర్ఫ్యూ విధింపు

అస్సాం పునర్వ్యవస్థీకరణకు నిరసనగా ప్రదర్శనలు: దుకాణాలు, భవంతులధ్వంసం

గౌహతి, జనవరి 27:

అస్సాం పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనకు నిరసనగా నిన్న గౌహతిలో జరిగిన అల్లర్లను పురస్కరించుకొని 18 గంటలకాలం పాటు కర్ఫ్యూ విధించారు. ఆస్తులలూటీ, భవంతులు, కార్ల ధ్వంసానికి పూనుకొన్న అల్లరి మూకను అదుపులో పెట్టేందుకు సైన్యాన్ని పిలిపించవలసివచ్చింది.

నిన్న ఉదయం జరిగిన దవుర్జన్యసంఘటనలను పురస్కరించుకొని నిన్న మధ్యాహ్నం 12—30 గంటలకు గౌహతిలోను, దాని పరిసర పట్టణాలలోను 20 చదరపుమైళ్ల ప్రాంతంలో 18 గంటల కాలంపాటు కర్ఫ్యూ విధించారు.

సుమారు అయిదు వేలమంది విద్యార్థులు, యువకులు "అస్సాం అస్సామీలకు చెందాలి" "ఇందిరాగాంధి ముర్దాబాద్" అని నినాదాలు చేస్తూ ప్రధాన వీధులగుండా వూరేగింపు జరిపారు. వారు వందలాది దుకాణాలు, పుస్తకాల షాపులు, మందుల దుకాణాలుపై దాడి చేశారు. కొత్త మార్కెట్, ఫ్యాన్సీబజార్ ప్రాంతంలోని పెక్కు రెస్టారెంట్‌లకు నిప్పుపెట్టారు. రెండంతస్థుల భవనాలు రెండింటిని దగ్ధం చేశారు. కొన్ని కోట్ల రూపాయలదాకా నష్టం జరిగి వుంటుందని అంచనా.

పోలీసులపర్యవేక్షణ అసమర్థంగా వున్నదని, కల్లోలిత ప్రాంతానికి పోలీసులు ఆలస్యంగా చేరారని, జిల్లా అధికారులు అంగీకరించారు. రాళ్లు రువ్విన సంఘటనలో పోలీసులు, అగ్నిమాపకదళం సిబ్బంది, కొందరు అధికారులతో సహా 35 మంది గాయపడ్డారు.

కొందరు రవుడీలతోసహా 99 మందిని నిన్న సాయంత్రంవరకు అరెస్టు చేయడం జరిగింది.

శాంతిభద్రతలను పరిరక్షించేందుకు పౌర అధికారులకు సహాయంగా సైన్యాన్ని కూడా పిలిపించడం జరిగింది. రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా, జాతీయ పతాకావిష్కరణకు విద్యార్థులు, వారి నాయకులు వ్యతిరేకించినందుకు ఈ గొడవ ప్రారంభమయింది. విద్యార్థులు, యువకులు జడ్జీకోర్టుకు దారితీసే మార్గాలన్నీ నిరోధించి, పతాకావిష్కరణను తిలకించడానికి ప్రజలు రాకుండా అడ్డుపడ్డారు. రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కె. పి. త్రిపాఠీ పోలీసు దళాలు, కొందరు పౌర, పోలీసు అధికారులు, పత్రికా విలేఖరుల సమక్షంలో పతాక వందనం స్వీకరించారు. పతాకోత్సవం అనంతరం విద్యార్థులు, యువకులు నల్ల ఐడాలతో వూరేగింపుగా బయలుదేరి కాటన్ కాలేజివద్దకు వెళ్లి జాతీయ పతాకాన్ని లాగివేశారు. అక్కడ నుంచి వారు పాన్‌బజార్‌వద్దకు వెళ్లి పోలీగ్రాఫ్, టెలిఫోన్ కార్యాలయాలపై గల జాతీయ పతాకాలను లాగివేసి, వాటికి నిప్పుపెట్టారు.

ఈ వూరేగింపులో మరికొందరి గుంపు కూడా చేరి, ఒక పుస్తకాలషాపుపై దాడిచేసి లూటీచేశారు. తర్వాత ఫ్యాన్సీబజార్ ప్రాంతానికి వెళ్లి అక్కడ దుకాణాలపై రాళ్లురువ్వి వందలాది దుకాణాలను ధ్వంసం చేశారు. పెక్కింటిని లూటీచేశారు. ఫ్యాన్సీబజార్‌లో కొత్తమార్కెట్ అంతటి నిప్పుపెట్టారు. ప్రక్కనున్న పెద్దభవంతికి చాలా నష్టం కలిగింది. గంటసేపు ఇంతటి స్వైరవిహారం జరిగి, ఎంతోనష్టం సంభవించినా, పోలీసులు ఆ ప్రాంతానికి రాలేదు.

పోలీసులు వచ్చిన తర్వాత కూడా గుంపు "అస్సాం అస్సామీలకే", "ఇందిరాగాంధి ముర్దాబాద్" అని నినాదాలు చేస్తూ, తమ దవుర్జన్యకార్యాలు కొనసాగించారు. పోలీసుల సమక్షంలోనే భవనాలపై రాళ్లురువ్వడం, దుకాణాలకు నిప్పుపెట్టడం కొనసాగించారు. ఫ్యాన్సీబజార్ ప్రాంతంలో దేవాలయంపై కూడా దాడిచేసి తలుపులు, కిటికీలు పగులగొట్టారు. అంతవరకు పోలీసులు ఎలాంటిచర్య తీసుకోనడం కాని, అరెస్టులు చేయడంకాని జరగలేదు.

అల్లరిమూక ఆస్తుల విధ్వంసానికి పూనుకుని నగరంలోని వివిధప్రాంతాలలో దుమ్మకొంది కార్లు, ట్రక్కులకు నిప్పు పెట్టారు.

రిపబ్లిక్ దినోత్సవాన్ని బహిష్కరించాలని అఖిల గౌహతి విద్యార్థుల సంఘం జనవరి 24వ తేదీన తీర్మానించిన తర్వాత గౌహతిలోని వివిధ కళాశాలలలో విద్యార్థులకు, పురప్రముఖులకు మధ్య తీవ్రంగా చర్చలు జరిగినవి. విద్యార్థి నాయకులు ప్రచురించిన కార్డులో తిరుగుతూ, నిన్నటి వూరేగింపును పర్యవేక్షించారని, వీరికి "యువజన కాంగ్రెస్"తో సంబంధం కలదని చెప్పబడుతున్నది.

నిన్న ఉదయం మొట్టమొదట మితవాద కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంపై దాడి జరిగింది. అక్కడ పార్టీ పతాకాన్ని లాగివేసి, పెక్కుమంది పార్టీనాయకులపై చేయి చేసుకున్నారు.

అఖిల గౌహతి విద్యార్థుల సంఘం ప్రతినిధి ఒకరు నిన్నరాత్రి పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, వూరేగింపు ప్రారంభదశలో అల్లర్లు జరగగలవని వూహించిన కొందరు విద్యార్థి నాయకులు ముందు జాగ్రత్తచర్యలు తీసుకొనవలసిందిగా పోలీసులకు సూచించారని చెప్పారు. నిన్నటి నేరాలలో ఏ విద్యార్థి అయినా నేరస్థుడని తేలితే అతనిపట్ల గట్టిగా వ్యవహరించవచ్చునని జిల్లా అధికారులకు విద్యార్థి నాయకులు చెప్పారని ఆ ప్రతినిధి అన్నారు.

నిన్న సాయంత్రానికి సైన్యం పరిస్థితిని అదుపులోనికి తెచ్చింది.

ప్రధాని, హోంమంత్రి ప్రభృతుల చర్చ

న్యూఢిల్లీ, జనవరి 27: గౌహతిలో పరిస్థితిని గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, దేశీయాంగమంత్రి శ్రీ చవాన్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, ఇతర సీనియర్ నాయకులు నిన్నరాత్రి సమీక్షించారు. అస్సాం పునర్వ్యవస్థీకరణ సమస్యపై అస్సాం మైదాన ప్రాంతాల జిల్లాల ప్రతినిధులను గురించి గట్టి అభిప్రాయమే వున్నప్పటికీ, ఆకస్మికంగా సంభవించిన ఈ అల్లర్లు కేంద్ర నాయకులకు కొంత ఆశ్చర్యాన్ని కలిగించినవి. అస్సాం మైదాన ప్రాంతాలవారికి సంతృప్తి కలిగించేవిధంగా అస్సాం పునర్వ్యవస్థీకరణ సమస్యను కేంద్రం పరిశీలించగలదని తెలుస్తున్నది.

ఈ సమస్యపై జాతీయ ఏకాభిప్రాయ సాధనకు కృషిజరిపేందుకు పార్లమెంటులో ప్రతి క్షణ సమావేశాన్ని దేశీయాంగమంత్రి త్వరలో ఏర్పాటు చేస్తున్నారు.

అస్సాం ముఖ్యమంత్రి ప్రకటన

అస్సాం, జనవరి 27: అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నిన్న ఇక్కడొక ప్రకటనచేస్తూ, అస్సాం విభజనకు తాము అంగీకరించమని, ప్రస్తుత రాష్ట్రం యథాతథస్థితిని పరిరక్షించేందుకు తాము కడకంటా పోరాడగలమని అన్నారు.

